# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 16 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 104/ పేజీలు : 8 / వెల : రూ.5/-




హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు బిగ్ షాక్..!



## ఈ అధికారం మీకెవరు ఇచ్చారు..!!

సుప్రీంకోర్టుకు రాష్ట్రపతి ముర్ము సూటి ప్రశ్న..

రాష్ట్రాలు అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులపై నిర్ణయం తీసుకునే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు కాలపరిమితి ఎలా విధిస్తారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీంకోర్టును ప్రశ్నించారు. అత్యున్నత న్యాయస్థానానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 (1) కింద 14 ప్రశ్నలను సంధిస్తూ అభిప్రాయాన్ని కోరారు.

2

## రాహుల్‌పై చర్యలకు రంగం సిద్ధం..!!

ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై చర్యలకు రంగం సిద్ధమైందని ప్రభుత్వ ఉన్నతాధికారులు వెల్లడించారు.




# పాకిస్థాన్ జీడీపీ కంటే మా దేశంలోని... రెండు రాష్ట్రాల జీడీపీ అధికం!

### మీకెందుకు మాతో యుద్ధం..?

పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ 2.6% వృద్ధితో క్షీణిస్తోంది. IMF 24 బెయిల్‌అవుట్లు ఇచ్చినా ఫలితం లేదు. భారత రాష్ట్రాలైన మహారాష్ట్ర, తమిళనాడుల జీడీపీ కూడా పాకిస్థాన్ జీడీపీ కంటే ఎక్కువ. పాకిస్థాన్ రక్షణపై అధిక ఖర్చు చేస్తుండగా, భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. రాజకీయ అస్థిరత, ద్రవ్యోల్బణం, చెల్లింపుల బ్యాలెన్స్ పాకిస్థాన్‌కు సవాళ్లుగా ఉన్నాయి.

పాకిస్తాన్ ఆర్థిక వృద్ధి నానాటికీ క్షిణించిపోతోంది. 1958 నుండి ఇప్పటి వరకు ఐఎంఎఫ్ (ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్) ఏకంగా 24వ బెయిల్ అవుట్లు ఇచ్చింది. అయినా కూడా పాకిస్థాన్ సరైన ఆర్థిక వృద్ధిని సాధించలేకపోతుంది. వాళ్ల ఆర్థిక పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే.. ఇండియాతో యుద్ధానికి దిగుతాం అని మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ నవ్వులపాలవుతోంది. నిజాలు మాట్లాడుకుంటే.. పాకిస్థాన్ ఏ కొసానా కూడా ఇండియాకు పోటీ కానేకాదు. ఇండియాతో ఎందుకు కనీసం ఇండియాలో భాగమై ఓ రెండు రాష్ట్రాలతో కూడా పాకిస్తాన్ పోటీ పడలేకపోతోంది. పాకిస్థాన్ జీడీపీ (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్) కంటే కూడా ఇండియాలోని మహారాష్ట్ర, తమిళనాడుల జీడీపీ అధికం. ఐఎంఎఫ్ తాజా డేటా ప్రకారం.. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ 2.6 శాతం వృద్ధి చెందింది, దాని జీడీపీ సుమారు 373.08 బిలియన్ డాలర్లుగా ఉంది. రాజకీయ అస్థిరత, అధిక ద్రవ్యోల్బణం, పేలవమైన చెల్లింపుల బ్యాలెన్స్ వంటి పునరావృత సమస్యలు పాకిస్తాన్ వృద్ధిని తగ్గిస్తూనే ఉన్నాయి. అదే క్రమంలో భారతదేశ జీడీపీ దూసుకుపోయింది. పాకిస్తాన్ వృద్ధి కంటే దాదాపు 10 రెట్లు ఎక్కువ వృద్ధిని సాధించింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఇండియా ఒకటి. 2025 నాటికి భారతదేశ వాస్తవ జీడీపీ వృద్ధి 6.4 శాతం వద్ద ఉంది. ప్రస్తుత ధరల వద్ద దేశ జీడీపీ 4 ట్రిలియన్ డాలర్లను అధిగమించింది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే..

..2వ పేజీలో






## వీరయ్య చౌదరి హత్య కేసు నిందితులకు కఠిన శిక్ష పడేలా చేస్తాం

- మాజీ ఎంపీపీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా లోకేశ్ గుర్తు చేసుకున్నారు
- యువగళం పాదయాత్ర సమయంలో వీరయ్య చౌదరి తనతో పాటు అడుగులు వేశారు
- పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన ఆయన దారుణహత్యకు గురవడం బాధాకరం
- వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా
- కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు : మంత్రి లోకేశ్

ఇటీవల ఒంగోలులో దారుణ హత్యకు గురైన తెదేపా నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు.

**ఒంగోలు:** ఇటీవల ఒంగోలులో దారుణ హత్యకు గురైన తెదేపా నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలులోని మాజీ ఎంపీపీ నివాసానికి మంత్రి వెళ్లారు. వీరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీరయ్య చౌదరి సతీమణి, కుమారుడు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి

..2వ పేజీలో



## జూన్ 21న విశాఖకు మోదీ

జూన్ 21న విశాఖపట్నంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగనున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరవుతూ, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ, ప్రముఖ యోగా సంస్థలతో కలిసి సుమారు 2 లక్షల మందితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది.


**అమరావతి :** విశాఖపట్నంలో జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సీఎస్ విజయానంద్ సంబంధితశాఖల అధికారులతో ప్రాథమికంగా సమీక్ష నిర్వహించారు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ సహకారంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈశా ఫౌండేషన్, యోగా స్పోర్ట్స్ అసోసియేషన్, వివిధ విశ్వవిద్యాలయాలు తదితర సంస్థల భాగస్వామ్యంతో సుమారు 2 లక్షల మందితో రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

# చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం.. రూ.33వేల కోట్ల పెట్టుబడులపై చర్చ

- 35వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలపనుంది
- ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలకు చెందిన వివిధ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి
- ఈ పెట్టుబడులపై సమావేశంలో చర్చించి పలు నిర్ణయాలు

**అమరావతి:** సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం కొనసాగు తోంది. 19 ప్రాజెక్టులకు సంబంధించిన రూ. 33వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలపై సమా వేశంలో చర్చిస్తున్నారు. 35వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలపనుంది. ఎనర్జీ, టూ రిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలకు చెందిన వివిధ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముం దుకొచ్చాయి. ఈ పెట్టుబడులపై సమావేశంలో చర్చించి పలు నిర్ణయాలు తీసుకోనున్నారు. ఈ సమావేశానికి మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేశ్, వాసంశెట్టి సుభాష్, సీఎస్ కె. విజయానంద్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.





..2వ పేజీలో

## జమ్ముకశ్మీర్‌లో నక్కి నక్కి చూస్తున్న ఉగ్రవాదులు... ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు హతం

జమ్ముకశ్మీర్‌లోని అవంతిపొరాలో ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా దళాలలకు, ఉగ్రవాదులకు జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌లో నరమేధం సృష్టించిన ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు భద్రతా దళాలు వేట కొనసాగిస్తున్నాయి. అవంతిపొరాలో గురువారం ఉదయం భద్రతా దళాలకు.. టెర్రరిస్టులకు...ఎదురు కాల్పులు జరిగాయి.

సూర్య



# ఈ అధికారం మీకెవరు ఇచ్చారు..!!

## సుప్రీంకోర్టుకు రాష్ట్రపతి ముర్ము సూటి ప్రశ్న..

రాష్ట్రాలు శాసనసభలో ఆమోదించిన బిల్లులను పరిశీలన పేరుతో గవర్నర్లు, రాష్ట్రపతి నెలల తరబడి జాప్యం చేస్తుండటంపై ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తమిళనాడు ప్రభుత్వం vs గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు గడువులోగా బిల్లులు ఆమోదించాల్సిదేనని అని ఆదేశించింది. అయితే, తాజాగా అత్యున్నత న్యాయస్థానం నిర్ణయాన్ని భారత ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తీవ్రంగా ఖండించారు. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు.

**ఆ అధికారం రాజ్యాంగబద్ధమేనా..** తమిళనాడు ప్రభుత్వం vs గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని తీర్పు వెలువరించింది. గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పిపంపడమో ఏదొకటి చేయాలని స్పష్టం చేసింది. బిల్లులు ఆమోదించకపోతే ఎందుకనే కారణాలు కచ్చితంగా చెప్పాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా ఇలాగే చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని, రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం గవర్నర్ల నిష్క్రియాపరత్వాన్ని న్యాయ సమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీం కోర్టుకు ఉందని జస్టిస్ జేబి పార్దివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం వెల్లడించింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు.

**సుప్రీంకు 14 ప్రశ్నలు..** రాజ్యాంగంలో అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పు ఎలా ఇవ్వగలరని రాష్ట్రపతి ముర్ము బుధవారం అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ఇచ్చిన 415 పేజీల తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు.



రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన అధికారాలను ఉపయోగించి 14 ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. నూతన సీజేఐగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రపతి ముర్ము ఈ తీర్పుపై స్పందించడం గమనార్హం.

**రాష్ట్రపతి ముర్ము అడిగిన 14 ప్రశ్నలు..** ఆర్టికల్ 200 కింద బిల్లును ప్రవేశపెట్టినప్పుడు గవర్నర్‌కు అందుబాటులో ఉన్న రాజ్యాంగ ఎంపికలు ఏమిటి? ఈ ఎంపికలను అమలు చేయడంలో గవర్నర్ మంత్రి మండలి సలహాకు కట్టుబడి ఉంటారా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ విచక్షణాధికారం వినియోగించడం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ చర్యలను న్యాయపరంగా పరిశీలించడానికి ఆర్టికల్ 361 పై సంపూర్ణ నిషేధాన్ని విధిస్తారా? రాజ్యాంగం ప్రకారం కాలపరిమితి లేకపోయినప్పటికీ ఆర్టికల్ 200 కింద గవర్నర్లు తమ అధికారాలను వినియోగించుకునేటప్పుడు కోర్టులు గడువులు విధించవచ్చా, విధానాలను సూచించవచ్చా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి విచక్షణాధికారం వినియోగించడానికి కోర్టులు కాలపరిమితి ని, విధానపరమైన అవసరాలను నిర్ణయించగలవా? గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరాలా? ఒక చట్టం అధికారికంగా అమల్లోకి రాకముందు గవర్నర్, రాష్ట్రపతి ఆర్టికల్ 200, 201 ప్రకారం తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధమైనవేనా? ఆర్టికల్ 142 ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్ వినియోగించే రాజ్యాంగ అధికారాలను న్యాయవ్యవస్థ సవరించగలదా లేదా అధిగమించగలదా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ అనుమతి లేకుండా రాష్ట్ర చట్టం అమలులోకి వస్తుందా? సుప్రీంకోర్టులోని ఏదైనా బెంచ్ ముందుగా ఒక కేసుకు గణనీయమైన రాజ్యాంగ వివరణ అవసరమా అని నిర్ణయించి దానిని ఆర్టికల్ 145(3) ప్రకారం ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌కు నివేదించాలా? ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు రాజ్యాంగ లేదా చట్టబద్ధమైన నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు జారీ చేయడం సబబేనా? ఆర్టికల్ 131 కింద దావా వేయడం ద్వారా కాకుండా వేరే మార్గాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలను పరిష్కరించడానికి సుప్రీంకోర్టును రాజ్యాంగం అనుమతిస్తుందా?

కాగా, రాజ్యాంగం ప్రకారం కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలకు గల అధికారాల పరిమితిపై రాష్ట్రపతి ముర్ము సంధించిన ప్రశ్నలకు సర్వోన్నత న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

### పాకిస్థాన్ జీడీపీ కంటే మా దేశంలోని

## రెండు రాష్ట్రాల జీడీపీ అధికం!

**(మొదటిపేజీ తరువాయి)** భారతదేశంలో కీలక రాష్ట్రాలైన మహారాష్ట్ర, తమిళనాడుల జీడీపీ కూడా ఇప్పుడు పాకిస్తాన్ జీడీపీ కంటే ఎక్కువగా ఉంది. మహారాష్ట్ర స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (GSDP) రూ. 42.67 లక్షల కోట్లు, తమిళనాడు GSDP రూ.31.55 లక్షల కోట్లు. మహారాష్ట్ర, తమిళనాడు రెండూ కూడా భారీ పారిశ్రామికీకరణతో దేశంలో కీలకమైన పారిశ్రామిక, ఆటోమోటివ్ కేంద్రాలుగా ఉన్నాయి. కాగా పాకిస్థాన్ ఆర్థిక సవాళ్లు ఎదుర్కొంటున్నప్పటికీ రక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తూనే ఉంది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను పాకిస్థాన్ రక్షణ బడ్జెట్‌ను 16.4 శాతం పెంచి 7.37 బిలియన్ డాలర్లు(సుమారుగా రూ. 60,655 కోట్లు) కేటాయించింది. ఇండియా 2026 ఆర్థిక ఏడాదికి గాను రక్షణ కోసం 81.72 బిలియన్ డాలర్లు (రూ. 6.72,556 కోట్లు) కేటాయించింది. ఇది గత సంవత్సరం కంటే 4.7 శాతం ఎక్కువ. ఇలా పాకిస్థాన్ జీడీపీ కంటే మన దేశంలో రెండు రాష్ట్రాల జీడీపీ అధికంగా ఉండటంతో మాతో మీకెందుకు యుద్ధం అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పాకిస్థాన్‌ను ట్రోల్ చేస్తున్నారు.

### వీరయ్య చౌదరి హత్య కేసు నిందితులకు

## కఠిన శిక్ష పడేలా చేస్తాం

**(మొదటిపేజీ తరువాయి)** ధైర్యం చెప్పారు. మాజీ ఎంపీపీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా లోకేశ్ గుర్తు చేసుకున్నారు. యువగళం పాదయాత్ర సమయంలో వీరయ్య



చౌదరి తనతో పాటు అడుగులు వేశారని లోకేశ్ తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన ఆయన దారుణహత్యకు గురవడం బాధాకరమని తెలిపారు. హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లోకేశ్ వెంట మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ఉగ్ర నరసింహా రెడ్డి, బీఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు ఉన్నారు

### జమ్ముకశ్మీర్‌లో నక్కి నక్కి చూస్తున్న ఉగ్రవాదులు...

## ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు హతం

**జమ్ముకశ్మీర్‌లోని అవంతిపొరాలో ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా దళాలలకు, ఉగ్రవాదులకు జరిగిన ఎదరు కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌లో నరమేధం సృష్టించిన ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు భద్రతా దళాలు వేట కొనసాగిస్తున్నాయి. అవంతిపొరాలో గురువారం ఉదయం భద్రతా దళాలకు.. టెర్రరిస్టులకు...ఎదురు కాల్పులు జరిగాయి.**

జమ్ముకశ్మీర్‌లోని అవంతిపొరాలో ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా దళాలలకు, ఉగ్రవాదులకు జరిగిన ఎదరు కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. జమ్ము కశ్మీర్‌లోని




పహల్గామ్‌లో నరమేధం సృష్టించిన ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు భద్రతా దళాలు వేట కొనసాగిస్తున్నాయి. అవంతిపొరాలో గురువారం ఉదయం భద్రతా దళాలకు.. టెర్రరిస్టులకు ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు టెర్రరిస్టులు హతమైనట్టు పోలీసులు వెల్లడించారు. అంతకు ముందు టెర్రరిస్టులు నక్కి నక్కి దాక్కున్న వీడియోలు వెలుగులోకి వచ్చాయి. ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా ఉపజిల్లా అవంతిపొరాలోని ట్రాల్ పరిధిలో నాదర్ గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్న సమయంలో ఉగ్రవాదుల కదలికలను పోలీసులు గుర్తించారు. దీంతో ఉగ్రవాదులు కాల్పులు జరపగా.. భద్రతా దళాలు కూడా ఎదరు కాల్పులు జరిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్ ముఠాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులు హతమైనట్లు అధికారులు వెల్లడించారు. మృతులు ఆసిఫ్ అహ్మద్ షేక్, అమీర్ నజీర్ వని, యావర్ అహ్మద్ భట్‌గా గుర్తించారు. పహల్గాం ఉగ్రదాడిలో వీరి హస్తం ఉందా? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ జరగడం 48 గంటల్లో ఇది రెండోసారి. మంగళవారం షోపియాన్ ప్రాంతంలోని జిన్‌పాథర్ కెల్లర్‌లో చోటుచేసుకున్న ఎదురుకాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వీరిని లష్కరే తయ్యిబాకు చెందిన ముఠా సభ్యులుగా గుర్తించారు. కశ్మీర్ లోయలో పలు దాడులకు పాల్పడినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి.

# రాహుల్‌పై చర్యలకు రంగం సిద్ధం..!!

**ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై చర్యలకు రంగం సిద్ధమైందని ప్రభుత్వ ఉన్నతాధికారులు వెల్లడించారు.**

తమ ఆదేశాలను ధిక్కరించిన నేపథ్యంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని దర్భంగా జిల్లా ఉన్నతాధికారులు వెల్లడించారు. గురువారం దర్భంగాలో జిల్లా ఉన్నతాధికారులు విలేకర్లతో మాట్లాడుతూ.. దర్భంగాలో అంబేద్కర్ హాస్టల్ వద్ద విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమానికి నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీకి అనుమతి ఇవ్వలేదని తెలిపారు. స్థానిక టౌన్ హాల్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించేందుకు నిర్వాహకులకు అనుమతి ఇచ్చామని స్పష్టం చేశారు. కానీ రాహుల్ గాంధీ మాత్రం అంబేద్కర్ హాస్టల్ వద్దే విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధమయ్యారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అడ్డుకొనేందుక పోలీసు సిబ్బంది చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్నారు. ఆ క్రమంలో అంబేద్కర్ హాస్టల్ వద్దకు రాహుల్ గాంధీ వస్తున్న క్రమంలో ఆయన్ని యూనివర్సిటీ గేట్ వద్ద పోలీసులు ఆపే ప్రయత్నం చేశారన్నారు. పోలీసుల ప్రయత్నాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకించాయని చెప్పారు. దీంతో యూనివర్సిటీ గేట్ తెరవక తప్పలేదన్నారు. అనంతరం ఖాన్‌కా చౌక్ వద్దకు రాహుల్ చేరుకుని.. అక్కడి నుంచి అంబేద్కర్ హాస్టల్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్దకు కాలినడకన ఆయన చేరుకున్నారని తెలిపారు. ఆ తర్వాత రాహుల్ గాంధీ



విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారని చెప్పారు. మీతో మాట్లాడటానికి, మీరు చెప్పింది వినేందుకు తాను ఢిల్లీ నుంచి వచ్చానని విద్యార్థులకు రాహుల్ గాంధీ వివరించారు. కానీ అధికారులు తానను ఆపేందుకు అడుగడుగునా అడ్డం పడ్డారన్నారు. అలాగే బ్యారీకేడ్స్‌ను రహదారులకు అడ్డంగా పెట్టారని చెప్పారు. కానీ తాను మరో మార్గం ద్వారా ఇక్కడికి చేరుకున్నారన్నారు. అంతేకాదు.. తనను ఎవరు ఆపలేరన్నారు. ఎందుకంటే తన వెనుక మీ బలం ఉందని చెప్పారు. దీంతో ప్రపంచంలో ఏ శక్తి తనను ఆపలేదని తెలిపారు. అలాగే బిహార్‌లోని నితీష్ కుమార్ ప్రభుత్వంతోపాటు ప్రధాని మోదీలపై ఈ సందర్భంగా రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. అదే విధంగా కులగణన నిర్వహించేందుకు పార్లమెంట్ సాక్షిగా ఒప్పుకోని ప్రధాని మోదీ.. తన ఒత్తిడి కారణంగా ఈ గణనను నిర్వహించేందుకు సానుకూలంగా స్పందించారని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రధాని మోదీ ప్రభుత్వం.. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, కులగణనతోపాటు నిరుపేదలకు వ్యతిరేకంగా పని చేస్తుందని మండిపడ్డారు. ఈ మోదీ ప్రభుత్వం కేవలం అదానీ, అంబానీ సంస్థలకు అనుగుణంగా మాత్రమే పని చేస్తుందంటూ రాహుల్ గాంధీ ఆరోపించారు. మరోవైపు అంబేద్కర్ హాస్టల్ వద్ద రాహుల్ గాంధీని ప్రసంగించేందుకు అనుమతించక పోవడంపై బిహార్‌లోని కాంగ్రెస్ పార్టీ వర్గాలు ప్రభుత్వంపై నిప్పులు చెరిగాయి. అదీకాక.. హాస్టళ్లలో పరిస్థితు ప్రస్తుతం ఎలా ఉన్నాయో తనకు తెలుసునన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ పరిస్థితులు మారుస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారు.

## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు బిగ్ షాక్..!

### భారీగా పెరిగిన మెట్రో టిక్కెట్ ధరలు

**హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ ఛార్జీలు మే 17 నుండి పెరుగుతున్నాయి. L&T మెట్రో రైల్ లిమిటెడ్ తీసుకున్న నిర్ణయం ప్రకారం, కనిష్ట టిక్కెట్ ధర రూ.10 నుండి రూ.12 కు, గరిష్ట ధర రూ.60 నుండి రూ.75 కు పెరిగింది. ఈ పెంపు దినచర్యా ప్రయాణికులకు భారం అవుతుందని భావిస్తున్నారు.**

హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు ఎల్అండ్‌టీ మెట్రో రైల్ లిమిటెడ్ ఊహించని షాకిచ్చింది. మెట్రో ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కనిష్ట టిక్కెట్ ధర రూ.12



నుంచి గరిష్ట టిక్కెట్ ధర రూ.75గా నిర్ణయించింది. పెంపు కంటే ముందు కనిష్ట ధర రూ.10, గరిష్ట ధర రూ.60గా ఉండేది. కాగా, పెంచిన ఛార్జీలు మే 17(శనివారం) నుంచి అమల్లోకి రానున్నాయి. నిత్యం మెట్రోలో ప్రయాణిస్తూ ఆఫీస్‌లకు వెళ్తున్న ప్రయాణికులకు ఈ పెంపు మరింత భారం కానుంది. ఈ ఛార్జీల పెంపుపై ఎల్ అండ్ టీ సంస్థ స్పందిస్తూ.. "మా విలువైన ప్రయాణీకుల నిరంతర మద్దతు, ప్రోత్సాహానికి మేం హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాం. హైదరాబాద్ మెట్రో రైలు సేవల నాణ్యతను అందరికీ నిర్వహించడానికి, పెంచడానికి అవసరమైన ఈ సవరించిన ఛార్జీల నిర్మాణాన్ని స్వీకరించడంలో మీ సహకారాన్ని మేం అభ్యర్థిస్తున్నాం" అని పేర్కొంది. కాగా లార్సెన్ అండ్ టూబ్రో అనుబంధ సంస్థ అయిన ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ నిర్మించిన విషయం తెలిసిందే. ప్రాజెక్ట్ డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ (DBFOT) ప్రాతిపదికన అమలు చేస్తారు. సెప్టెంబర్ 4, 2010న అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో రాయితీ ఒప్పందం కుదుర్చుకుంది.

## వర్షాలు బాబోయ్ వర్షాలు.!

### ఏపీలోని ఈ ప్రాంతాలకు భారీ రెయిన్ అలెర్ట్..

**రాగల 7 రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదులో స్వల్ప తగ్గుదలతో గణనీయమైన మార్పు లేదు. వచ్చే 3 రోజులు రాష్ట్రంలో వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయో.. ఇప్పుడు ఈ ఆర్టికల్‌లో తెలుసుకుందామా.. మరి లేట్ ఎందుకు ఈ స్టోరీపై లుక్కేయండి మరి.**

నైరుతి రుతుపవనాలు ఈరోజు ఆగ్నేయ అరేబియా సముద్రం, మాల్దీవులు %ß% కొమోరిన్ ప్రాంతం, దక్షిణ బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, అండమాన్



దీవులు, అండమాన్ సముద్రంలోకి మరింత విస్తరించాయి. రుతుపవనాల ఉత్తర పరిమితి పయనం 5ీ ఉత్తర అక్షాంశం, 70ీతూర్పురేఖాంశం, 6ీఉత్తర అక్షాంశం, 80ీ తూర్పురేఖాంశం,7ీఉత్తర అక్షాంశం, 85ీతూర్పురేఖాంశం,8 ీఉత్తర అక్షాంశం, 87ీతూర్పురేఖాంశం, 10ీ ఉత్తర అక్షాంశం, 90ీ తూర్పురేఖాంశం, లాంగ్ ఐలాండ్, 15ీఉత్తర అక్షాంశం, 95ీతూర్పురేఖాంశం. 17ీఉత్తర అక్షాంశం, 97ీతూర్పురేఖాంశం వరకు కొనసాగుతున్నది. రాబోయే 3-4 రోజుల్లో దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవులు %ß% కొమోరిన్ ప్రాంతంబీ దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ దీవులు, అండమాన్ సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు.. మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలలో నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. నిన్నటి అండమాన్ సముద్రంపై వున్న ఉపరితల ఆవర్తనం ఇప్పుడు ఆగ్నేయ బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టానికి 3.1 %ß% 5.8 కి.మీ మధ్య ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశ వైపుకు వంగి ఉంది. తమిళనాడు తీరాన్ని ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఇప్పుడు ఉత్తర తీరప్రాంత తమిళనాడు, పొరుగు ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో వాయువ్య / నైరుతి దిశగా గాలులు వీస్తాయి.

వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు: **ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ %ß% యానాం :-ఈరోజు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీవర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 50 -60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**రేపు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీవర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 50 -60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంద

**ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్:- ఈరోజు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి .మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**రేపు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది

**ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి .మీ. వేగంతో వీచే అవకాశం ఉంది

**రాయలసీమ :- ఈరోజు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 50 -60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**రేపు:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 50 -60 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది

**ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

సూర్య



పాకిస్తాన్ ఉగ్రవాదుల పేరు చెప్పి భారత దేశంలో రాజకీయ పర్వం గడుపుతున్న

# బిజెపికి గుణ పాఠం చెప్పాలి

**ఆదోని ప్రొఫెసర్ మాజీ జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్షావలి**

**ఆలూరు (రూరల్) మే15 సూర్య న్యూస్:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పాకిస్తాన్, ఉగ్రవాదుల పేరు చెప్పుకొని దేశంలో పబ్బం గడుపుతోందని ఆదోని ప్రొఫెసర్ మరియు



జై భారత్ పార్టీ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్షావలి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఫోన్ లైన్ లో సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ దేశంలో ఇక బిజెపి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన అన్నారు. పాకిస్తాన్ దేశం జనసాంద్రత మొత్తం మీద మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతా కూడా ఉండదని, వారి ఆర్మీ సైతం మన సైనిక బలంతో పదవి వంతు కూడా ఉండదని, అంతేకాకుండా పాకిస్తాన్లోని అతిపెద్ద రాష్ట్రమైన దలుచిస్తాన్ 40 ఏళ్ల క్రితమే సొంత దేశంగా ప్రకటించుకుందని అలాంటి పాకిస్తాన్తో మరియు ఉగ్రవాదం పేరు చెప్పి ప్రస్తుతం కేంద్ర రాష్ట్రం దేశ ప్రజలకు మాయ మాటలు చెబుతూ రాజకీయ స్వలాభం కోసం అన్నారు. పాకిస్తాన్ పేరు చెప్పి భారత దేశంలో అనేక రాజకీయాలు చేయొచ్చని మరియు ముస్లింలను దోషులుగా చూపించి అవలీలగా హిందూ సామాజిక వర్గాల ఓట్లను సంపాదించుకోవచ్చుని, పైగా యుద్ధం నెపంతో లక్షల కోట్ల రూపాయలను దొంగ లెక్కలు చూపించడమే కాక వాటి ద్వారా దేశద్రోహులుగా వేలకోట్లను బ్యాంకులకు ఎగ్గొట్టిన వారికి బ్యాంకు రుణమాఫీలను చేస్తూ ఆర్థిక నేరాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఇందుకు నిదర్శంగా ఈ మధ్యకాలంలో బ్యాంకులకు రు అరవై తొమ్మిది వేల కోట్ల బకాయిలు పడ్డ ఆర్థిక నేరస్తుడైన పిఎన్బి కుంభకోణ ప్రధాన నిందితుడు మెహుల్ చౌక్సికి రూ 8048 కోట్లు, ఆర్ఇఐ ఆగ్రో కు రూ.4314 కోట్లు, కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యాకు 19 43 కోట్ల బ్యాంకు రుణాలను రద్దుచేసి భారత ప్రజల ధన ,మాన ప్రాణాలను యుద్ధం పేరుతో మోసం చేస్తూ ప్రపంచ దేశాల దృష్టిని తన వైపుకు తిప్పుకొనవచ్చునని దురుద్దేశంతో ప్రధాని మోడీ టైం పాస్ యుద్ధాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని దుయ్యబట్టారు. ఇలాంటి వారికి ఇప్పటికైనా దేశ ప్రజలు మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహించకుండా విద్యావంతులు బుద్ధిమంతులకు రాజకీయ అరంగేట్రం చేసేందుకు తోడ్పాటు అందించాలని ఆయన పేర్కొన్నారు.


మెడికల్ కళాశాల ను వెంటనే

# ప్రారంభించాలి

**కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయాలని నిర్ణయించడం గర్హనీయం**

**డాక్టర్ ఎన్.తులసి రెడ్డి, ధ్రువకుమార్ రెడ్డి**

**పులివెందుల టౌన్ మే 15 సూర్య న్యూస్ :** పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాల పూర్తి అయి సంవత్సరం దాటినా ప్రారంభించక పోవడం గర్హనీయమని రాజ్యసభ మాజీ




సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి, పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. గురువారం పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 670 కోట్లు ఖర్చు చేసి పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాల ను సర్వాంగ సుందరంగా నిర్మించారని అన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి నేషనల్ మెడికల్ కమీషన్ 16-8-2024 న 50 యంబిబిఎస్ సీట్లు మంజూరు చేసిందని మౌలిక సదుపాయాలు లేవని, సిబ్బంది కొరత ఉందని సాకులు చూపి మంజూరు చేసిన ఎంబిబిఎస్ సీట్లను వద్దని చంద్రబాబు ప్రభుత్వం 10-9-24 న నేషనల్ మెడికల్ కమీషన్ కు లేఖ వ్రాసిందని తెలిపారు. ఇది దురదృష్టకరమని కూటమి ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమని అన్ని రాష్ట్రాలు అడిగి ఎంబిబిఎస్ సీట్లు తెచ్చుకుంటూ వుంటే చంద్రబాబు ప్రభుత్వం మంజూరైన సీట్లు వద్దనడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అసమర్ధత కారణంగా ఆంధ్ర ప్రదేశ్ 2024-25 లో 700 ఎంబిబిఎస్ సీట్లను, 2025-26 లో మరో 700 ఎంబీబీఎస్ సీట్లను కోల్పోయిందని పేర్కొన్నారు. పులివెందుల, ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పార్వతీపురం, అమలాపురం, బాపట్ల, నర్సీపట్నం, పెనుకొండ, పాలకొల్లు ప్రభుత్వ వైద్య కళాశాలల ను ప్రైవేట్ పరం చేయాలని, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించడం శోచనీయమని దీనివలన ప్రతిభావంతులైన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతారని తెలిపారు. ప్రతిభకు పాడె కట్టడమే ఈ చర్య ఎన్టీఆర్ ఆశయాలకు విరుద్ధం వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయవద్దని, పులివెందుల మెడికల్ కళాశాల ను ప్రభుత్వ రంగం లోనే నడపాలని, ఈ విద్యా సంవత్సరంలోనే కళాశాల ను ప్రారంభించాలని తులసి రెడ్డి, ధ్రువ కుమార్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, శంకర్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, దీక్షిత్, ఓబులేసు యాదవ్, నూర్ బాషా, నాగరాజు, వెంగళ్ రెడ్డి, సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, రామాంజ నేయ రెడ్డి, మహబూబ్ బాషా, బద్రి, నాగరాజు, రమణ, వినయ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**మే 20 తారీకున జరగబోయే దేశవ్యాప్తసమ్మె కరపత్రాలు విడుదల సిఐటియు**

**ధర్మవరం మే 15 సూర్య న్యూస్** పట్టణంలో సిఐటియు నాయకులు జె వి రమణ, ఎస్ హెచ్ బాషా,టీ అయుబ్ ఖాన్, మాట్లాడుతూ ఈనెల 20 తారీకున కార్మిక హక్కులను



కాపాడడం కోసం ,నాలుగు కార్మిక కోడ్స్ రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మిక విధానాన్ని రద్దుచేసి కార్మికులందరికీ రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, ప్రవేటీకరణ ఆపాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలనివిశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని తదితర ప్రధానమైన డిమాండ్ల సాధనకై ఈనెల 20వ తారీఖున జరగబోయే సమ్మె జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపును ఇస్తూ కరపత్రాలు విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్. ఆదినారాయణ, బొగ్గు నాగరాజు, అనిల్, రాము, నాగవేణి జయమ్మ, పోతలయ్య, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు ఆలయాన్ని కలసిగట్టుగా నిలబెట్టడం అభినందనీయం

**శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి**

**పల్నాడు/వెల్దుర్తి మే 15 సూర్య న్యూస్ :** క్రీస్తు ఆలయాన్ని నిలబెట్టేందుకు అన్ని వర్గాల వారు కలిసికట్టుగా కృషి చేయడం అభినందనీయమని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం వెల్దుర్తి మండల పరిధిలోని మండాది గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆంధ్రా ఇవాంజికల్ లూధరన్ క్రీస్తు మందిరం, కమిటీ హాల్ ను శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయనకు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు బ్రహ్మానంద రెడ్డిని ఘనంగా సన్మానించారు. దాదాపు 16 ఏళ్లుగా నిర్మాణ దశలో ఉన్న చర్చి.., కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10



నెలల్లోనే నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సంయుక్త ఆర్థిక సహకారంతో అన్ని హంగులతో పూర్తి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి క్రైస్తవులు, సంఘ పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మినీ మహానాడు...

# విజయవంతం చేయండి

**చింతలపూడి నాలుగు మండలాల నాయకులతో సమావేశం**

**చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్**

**చింతలపూడి మే 15 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి పార్టీ ఆదేశాల మేరకు ఈనెల కడప జిల్లాలో మహానాడు జరగనున్న నేపథ్యంలో ఏలూరు జిల్లా లింగపాలెం





మండలంలో మినీ మహానాడు నిర్వహించేందుకు నాలుగు మండలాల నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు నాలుగు మండలాల నుండి ఈ మినీ మహానాడు కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు వచ్చేలా గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు ఉన్న నాయకులు కృషి చేయాలని చింతలపూడి శాసనసభ్యులు ఆర్కే ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన టిడిపి సమావేశంలో నాయకులను ఆదేశించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త ఈనెల 18,వ తారీకు ఆదివారం నిర్వహించనున్న మినీ మహానాడు లో పాల్గొనేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాలుగు మండలాల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని

# జయప్రదం చేయండి

**: గువ్వల రమేష్ రెడ్డి పిలుపు**



**చౌడేపల్లి మే 15 సూర్య న్యూస్ :** మండలంలోని కాటిపేరి పంచాయితీ లో నూతనంగా నిర్మించినటువంటి ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ కళాశాల ప్రారంభోత్సవానికి శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ, యువజన, క్రీడాశాఖ మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డి విచ్చేయుచున్నారు. కావున మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,మండల స్థాయి క్లస్టర్ యూనిట్, బూత్ స్థాయి కమిటి సభ్యులు కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమములో పాల్గోని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు.

## వాడపల్లి వెంకన్నకు 1,28,000 విరాళం

**ఆత్రేయపురం మే14 సూర్య న్యూస్:** వాడపల్లి ఏడువారాల వెంకన్నకు భక్తులు అందజేశారు. కోనసీమ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర



స్వామి ఆలయ అన్నదాన అభివృద్ధికి అమలాపురం చెందిన కంచెర్ల నాగ వీర వెంకట సత్యనారాయణ సూర్య లక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు కలిసి సుమారు 1,28,000 రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు వెంకటేశ్వర స్వామి చిత్రపటం ఇచ్చి సత్కరించారు.

వేసవిలో పశుగ్రాసం కొరతను...

# అధిగమించేందుకే దాణా పంపిణీ

**పశుపోషకులకు దాణా బస్తాలు పంపిణీ..50 శాతం సబ్సిడీపై పశువులకు దాణా**

**ఎన్టీఆర్ బ్యూరో మే 15సూర్య న్యూస్ :** విజయవాడ ,గొల్లపూడి పశువుల పెంపకందారులకు పోషకాలతో కూడిన పశువుల సమీకృత దాణా బస్తాలను 50 శాతం రాయితీతో పంపిణీ



చేస్తున్నట్లు మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా తెలుపు రంగు రేషన్ కార్డు కలిగిన సన్న, చిన్నకారు రైతులకు, పశుపోషకులకు రాయితీపై దాణాను అందజేస్తున్నట్లు వెల్లడించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో ఈ దాణా బస్తాలను స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఒక్కో కుటుంబానికి గరిష్ఠంగా 2 పెద్ద పశువులు, ఒక దూడకు 90 రోజులకుగాను 450 కేజీల దాణాను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ?1,100 విలువైన 50కేజీల బస్తాను ?555కే అందిస్తున్నట్లు తెలిపారు. పశుగ్రాసం కొరతను అధిగమించేందుకే ఈ చర్యలు చేపట్టామన్నారు. 20 శాతం ప్రొటీన్ కలిగిన ఈ దాణాను తొలిసారి అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 21 లక్షల మంది పశు పోషకులకు లబ్ధి కలిగించేలా రూ.69 కోట్ల వ్యయంతో 31,067 టన్నుల దాణా పంపిణీకి పశుసంవర్ధక శాఖ చర్యలు చేపట్టిందన్నారు. ఈ రాయితీ వల్ల ఆర్థికంగా అదనపు భారం పడుతున్నప్పటికీ వేసవిలో పశుగ్రాసం కొరతను అధిగమించి, నిలకడగా పాడి ఉత్పత్తులు సాధించడానికి కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. అర్హులైన పశుపోషకులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పాలీసెట్ లో మెరిసిన...

# ఉచిత కోచింగ్ విద్యార్థులు

**పులివెందుల టౌన్ మే 15 సూర్య న్యూస్** స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాలీసెట్ ప్రవేశాలకు పాత రమణప్ప సత్రం పాఠశాలలో



నిర్వహించిన ఉచిత కోచింగ్ నందు విద్యార్థులు ఉత్తమ ర్యాంకులను సాధించారు ఈ సందర్భంగా ఉ త్తమ ర్యాంకు లు సాధించిన విద్యార్థుకు గురువారం అభినందన కార్యక్రమం లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం లింగాల మండల విద్యాశాఖ అధికారి రామక్రిష్ణయ్య, జెఎన్ టీయూ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శేష మహేశ్వరమ్మ, సుబ్బారెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, విజయానందన్ రెడ్డి, రామాంజనేయులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా ఉత్తమ ర్యాంకు లు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు, బహుమతులు అందజేసి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా వేసవి లో సైతం కోచింగ్ ఇచ్చిన ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు రామలక్ష్మణ్ రెడ్డి, వైసీపీ జిల్లా విద్యార్థి విభాగం కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, సేవాసమితి బృందం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీ పై దాణా, విత్తనాల పంపిణీ

**రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం...విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చదలవాడ అరవింద బాబు**

**కారంపూడి మే 15 సూర్య న్యూస్. :** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చదలవాడ అరవింద్ బాబు ఉద్ఘాటించారు. గురువారం కారంపూడి మండల కేంద్రంలోని పశు వైద్యశాల నందు రైతులకు సబ్సిడీపై పశువుల దాణా, పశుగ్రాస విత్తనాలను పంపిణీ కార్యక్రమం అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, విశిష్ట అతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబులు పాల్గొన్నారు. అనంతరం వారు 50 శాతం సబ్సిడీ పై పశువుల దాణా, 70 శాతం పశుగ్రాసం విత్తనాలను రైతులకు అందజేశారు.



**రైతు సంక్షేమానికి జగన్ రెడ్డి తూట్లు పొడిచారు..** ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి దూట్లు పొడిచారని ఎమ్మెల్యే జూలకంటి వాపోయారు. వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా అందించే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పశువుల దాణా, పశుగ్రాసం కోసం అందించే గడ్డి విత్తనాలను సద్వినియోగపరచుకొని, పాడి పరిశ్రమను వృద్ధి చేసుకోవాలని సూచించారు.

**వరికపూడిశెలను కచ్చితంగా పూర్తి చేస్తాం..** కూటమి ప్రభుత్వ హయాంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పల్నాడు ప్రజల జీవనాడి వరికపూడిశెలను కచ్చితంగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అరవింద్ బాబు స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని.., నిలిచిపోయిన అనేక రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపై రైతు దృష్టి సారించినప్పుడే స్థితిగతులు మారతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కాంతారావు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మోహన రెడ్డి, దుర్గి పశు వైద్యులు డాక్టర్ దిలీప్, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుర్రి శివారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, కారంపూడి మండల అధ్యక్షులు సురేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచర్లలో 19 న మినీ మహానాడు

## మినీ మహానాడును జయప్రదం చెయ్యండి:జూలకంటి బ్రహ్మానంద రెడ్డి

**మాచర్ల మే 15 సూర్య న్యూస్ :** మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపం నందు ఈ నెల 19, అనగా సోమవారం



సాయంత్రం 4 గంటలకు మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానం దరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఇతర ముఖ్య నేతలు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని వెల్లడించారు. స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు జయంతిని స్మరించుకుంటూ తెలుగుదేశం పార్టీ ఏటా నిర్వహించే మహానాడుకు మద్దతుగా నియోజకవర్గాల్లో మినీ మహానాడు నిర్వహించడం అనవాయితీ అని ఆయన పేర్కొన్నారు. కావున నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున తరలివచ్చి మినీ మహానాడును జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# జకీయా ఖానం ముస్లింలకు నమ్మక ద్రోహం చేశారు

## మున్సిపల్ వైస్ ఛైర్మన్ పఠాన్ హాఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్

**జగ్గయ్యపేట మే15 సూర్య న్యూస్ :** శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకీయా ఖానం బీజేపీలో చేరి ముస్లిం సమాజానికి నమ్మక ద్రోహం చేశారని జగ్గయ్యపేట మున్సిపల్ వైస్




ఛైర్మన్ పఠాన్ హాఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్ మండిపడ్డారు. గురువారం జగ్గయ్యపేట పట్ట ణంలోని వైయస్ఆర్ సిపి నియో జకవర్గ కార్యాలయంలో ముస్లిం నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వైస్ ఛైర్మన్ పఠాన్ హాఫీజున్నిసా మాట్లాడుతూ ఆమెను ఉన్నత పదవిలో కూర్చోబెట్టి, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు దక్కిందన్నారు. జాతీయ పార్టీలు అయిన కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ముస్లింలను ఇప్పటివరకు కేవలం ఓటు బ్యాంకుగానే చూశారు తప్ప వారికీ చట్ట సభల్లో సముచిత స్థానం, ఉన్నత పదవులు ఇవ్వడం కానీ జరగలేదన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముస్లింలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రితో పాటు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్ తదితర పదవుల్లో అవకాశం కల్పించిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.మతతత్వ పార్టీ బీజేపీలో చేరి ముస్లిం జాతికి తీరని ద్రోహం చేసిన జకీయా ఖానంను ముస్లిం జాతి క్షమించదన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, జగ్గయ్యపేట పట్టణ మహిళా అద్యక్షురాలు షేక్ మునిరా తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో హాస్టల్ సీట్లు పెంచాలని డీఈఓ కు వినతి

### వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి

**హొళగుంద మే 15 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు హాస్టల్ సీట్లను పెంచాలని వైకాపా జిల్లా



ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కర్నూలులోని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్కు మరియు పాఠశాల ప్రాజెక్టు డైరెక్టర్ కలిసి స్థానికంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ఆలూరు నియోజకవర్గం అన్ని విధాలుగా వెనుకబడి ఉందని అలాంటి వెనుకబడిన నియోజకవర్గం విద్యాభివృద్ధి పరంగా అభివృద్ధి పరచాలంటే కస్తూరిబా గాంధీ పాఠశాలలలో హాస్టల్ సీట్లను పెంచి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉపయోగం చేకూర్చాలని అన్నారు. అంతేకాకుండా హాస్టల్ విద్యార్థులకు సీట్లు కేటాయించకపోవడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువును మధ్యలో ఆపేసే పరిస్థితి నెలకొన్నదని ఇప్పటికైనా సమస్యను పరిష్కరించి కేజీబీవీ హాస్టల్లో సీట్లు పెంచాలని అలాగే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చదువుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు.

# ఉపాధి శ్రామికుల మధ్యన బండారు... పుట్టినరోజు వేడుకలు

**కోనసీమ /ఆత్రేయపురం మే 15 సూర్య న్యూస్:** కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పుట్టినరోజు వేడుకలను నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు,



ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. కొత్తపేట గ్రామ శివారు చిన్నమెరక గ్రామంలో ఉపాధి శ్రామికుల మధ్యన గుబ్బల మూర్తి బండారు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఉపాధి శ్రామికులకు తినిపించారు. ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న శ్రామికులు బండారు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.నిరాడంబరతను కోరుకునే బండారు పుట్టినరోజు వేడుకలకు ఎప్పుడూ దూరంగా ఉంటూ వస్తున్నారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగానే పుట్టినరోజు వేడుకలను ఉపాధి శ్రామికుల మధ్య జరిపామని సీనియర్ టిడిపి నాయకులు గుబ్బల మూర్తి తెలిపారు. ఆయన అందుబాటు లేకపోయినా వేడుకలను పార్టీ శ్రేణులు అభిమానులు ఘనంగా నిర్వహించి తమ అభిమానాన్ని సాటుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుబ్బల సుబ్రహ్మణ్యం, గుబ్బల వెంకటరమణ గుబ్బల వీర్రాజు, యల్లమెల్లి శ్రీను, రాయుడు ఏడుకొండలు. గుబ్బల శ్రీను.గుబ్బల భగవాన్.గుబ్బల ఏడుకొండలు .గుబ్బల నాగరాజు.బొక్కా త్రిమూర్తులు. యనమదల మంగా గుబ్బల అనంత లక్ష్మి. రాయడు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఇళ్లు పథకంలో పేదలు... ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలి

## : జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్

**నెల్లూరు మే 15 సూర్య న్యూస్** అందరికీ ఇళ్ళు పథకంలో పేదలు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు నోడల్ అధికారి కొల్లాబతుల కార్తీక్ ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి ,ఇల్లు నిర్మించాలని నిర్ణయం తీసుకుందన్నారు .ఈ పథకంలో గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు , నగర, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికీ ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు ..గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు పొందిన వారికి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, పట్టణ ప్రాంతాల్లో టిడ్కో లేదా %ఖాదీ% ఇల్లు మంజూరు చేస్తారన్నారు .గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు లేకపోతే ప్రభుత్వం భూములు సేకరించి పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జీవితకాలంలో ఒక కుటుంబానికి ఒకసారి మాత్రమే ఇంటి స్థలం ఇవ్వబడుతుందని,ఒకసారి స్థలం పొందినవారు మరలా పొందకుండా ఆధార్ ,రేషన్ కార్డు స్థలానికి లింక్ చేయ బడుతుందనీ అన్నారు. ఇల్లు మంజూరైన రెండు సంవత్సరాల్లో ఇంటిని నిర్మించుకోవలసి ఉంటుందన్నారు. ఇంటి స్థలం పొందాలంటే దారిద్ర్య రేఖకు



దిగువన ఉండి తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలని రాష్ట్రంలో ఎక్కడ ఇల్లు కానీ స్థలం కాని ఉండ కూడదనీ ,గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఇల్లు పొంది ఉండకూడదన్నారు. మెట్ట భూమి ఐదు ఎకరాలు పైగా, మాగాణి 2.5 ఎకరాల పైగా ఉన్నవారు అర్హులు కారని తెలిపారు. లబ్ధిదారులు వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని , క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ కోసం అధికారులు జాబితా గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. గ్రామ/వార్డు సభ లబ్ధిదారుల ను ఎంపిక చేస్తుందన్నారు. లబ్ధిదారుల జాబితా జిల్లా కలెక్టర్ ఆమోదం అనంతరం సంబంధిత తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లకు పంపబడతాయని తెలిపారు. రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో వీటిని పరిశీలించడానికి కమిటీలు ఏర్పాటు చేసిందని తెలిపారు.ఈ పథకం కింద ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో 1221 దరఖాస్తులు, పట్టణ ప్రాంతాల్లో 417 మంది దరఖాస్తు చేసుకున్నారని ఇంకా అర్హులైన పేదలు ఇళ్ల స్థలాల కోసం త్వరగా దరఖాస్తు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ కోరారు.

# కార్పొరేట్ తరహా వసతులతో... విఆర్ హైస్కూల్

## పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

**నెల్లూరు మే 15 సూర్య న్యూస్** నగరంలోని నిరుపేద విద్యార్థుల కోసం వి ఆర్ హైస్కూల్ ను కార్పొరేట్ తరహా వసతులతో రాష్ట్రం లోనే ఒక బెస్ట్ స్కూల్ గా తీర్చిదిద్దుతున్నట్లు





రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. గురువారం ఉదయం నగరంలోని వీఆర్ హైస్కూల్ ఆధునీకరణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. తొలగించిన భవనాల స్థానం లో ప్లే గ్రౌండ్ ఏర్పాటుపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. కాపౌండ్ వాల్ పటిష్టంగా నిర్మించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు పేద పిల్లల కోసం నగరం నది బొడ్డు లో ఉన్న వీఆర్ హైస్కూల్ ను పునరుదరిస్తామని చెప్పిన ప్రకారం సిద్ధం చేస్తున్నామన్నారు. ఎన్ సి సీ ఆధ్వర్యంలో పనులు శరవేగంగా కోన సాగుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో నెల్లూరు నగరంలో 94 వేల ఇళ్లు ఉండగా 84 వేల ఇళ్ళు తిరిగానని, పేదపిల్లల చదువుల దుస్థితి స్వయంగా చూసిన తరువాత వాళ్లందరికీ కార్పొరేట్ తరహాలో విద్యాలయం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చానని, ఆ మేరకు హామీని నిలబెట్టుకుంటున్నట్లు చెప్పారు. దారిద్ర్యరేఖకు దిగువవున్న పిల్లలకే ఇక్కడ అవకాశం కల్పిస్తామన్నారు. ఏడాదికి వెయ్యిమందిచొప్పున ఐదేళ్లకు ఐదువేల మంది పేదపిల్లలకు అడ్మిషన్ కల్పిస్తానన్నారు. స్కూల్ కు దగ్గరగా ఉన్న 6 నుండి 10 తరగతులు చదివే పిల్లలకు సైకిల్స్ ఇస్తామని ,మరి కొంత మందికి ఉచిత ట్రాన్స్పోర్ట్ కల్పిస్తామని, ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ ఉచిత పౌష్టికాహారం అందిస్తామన్నారు. కార్పొరేట్ ను తలదన్నే రీతిలో సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. పాడుబడ్డ భవనాలు తొలగించి ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నెలాఖరు లోపు పనులన్నీ పూర్తవుతాయన్నారు.జూన్ 12 నాటికి ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలోనే మోడల్ స్కూల్ గా విఆర్సీ రూపాంతరం చెందబోతోందన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్ ,మున్సిపల్ కమిషనర్ నందన్ , స్థానిక నాయకులు ,కార్యకర్తలు,ఎన్సీసీ, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# డెల్టా రైతుల నుదిటి రాతలు మార్చిన... అసమాన్యుడు సర్ ఆర్థర్ కాటన్

## సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు

**విజయవాడ మే 15 సూర్య న్యూస్ :** గోదావరి, కృష్ణా డెల్టాల రూపశిల్పి సర్ ఆర్థర్ కాటన్ 222 వ జయంతి సందర్భంగా ఈరోజు ఉదయం విజయవాడలోని జలవనరుల శాఖ ఆవరణలోని కాటన్



విగ్రహానికి సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ.. 1852లో కాటన్ ధవళేశ్వరం దగ్గర గోదావరి నదిపై ఆనకట్ట నిర్మాణం పూర్తి చేసి ఆ ప్రాంత ప్రజల హృదయాల్లో అపర భగీరథుడు గా మిగిలి ఘనకీర్తిని సంపాదించుకున్నారని దేశ చరిత్రలో తొలిసారిగా కృష్ణ, గోదావరి డెల్టా లా వ్యవస్థను కాల్వల ద్వారా ఆయకట్టు, డ్రైనేజ్ పద్ధతిలో నిర్మించి మార్గదర్శకులైనారన్నారు. 1840 లో నే కృష్ణానదిపై ఆనకట్ట ప్రతిపాదనలు బ్రిటీష్ ప్రభుత్వానికి పంపించి సిఫారసు చేయటమే కాకుండా ధవళేశ్వరం బ్యారేజ్ పూర్తి అయిన తర్వాత కృష్ణా నదిపై ఆనకట్టను నిర్మించారనారు. అందుకే గోదావరి, కృష్ణ డెల్టా ప్రాంత ప్రజలు దేవాలయాలకు వెళ్ళినప్పుడు మొదటిగా అన్నం పెట్టిన వాడే దేవుడిగా భావించి కాటన్ మహాశయుడిని స్మరించుకోవడం జరుగుతుందన్నారు.సాంకేతిక పరిజ్ఞానం అంతగా లేని ఆ రోజుల్లోనే కాటన్ వందలాది మైళ్ళు గుర్రంపై తిరిగి ఈ మహా యజ్ఞాన్ని పూర్తి చేశారని, ఈ ప్రాంత ప్రజలు తినే తిండిలో, తాగే నీటిలో, ఈ ప్రాంత అభివృద్ధిలో వెల్లివిరిసిన నాగరికతలో ఆయనే కనపడతారని, రైతు వ్యవసాయానికి అనుకూలంగా కృష్ణా, గోదావరి డెల్టాలను ఆధునికీకరణ చేసి నీటి వృధాను తగ్గించి, కాటన్ మహాశయుని ఆశయాలు కాపాడి మన ముందు తరాలకు అందించడమే ఆయనకు మనం అందించే నివాళి అన్నారు. కాటన్ ఇచ్చిన స్ఫూర్తితో ప్రస్తుత ఎన్.డి.ఎ. ప్రభుత్వం లో రాష్ట్రా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దశ దిశ నిర్దేశంతో రాష్ట్రా జలవనరుల శాఖ మంత్రి వర్యులు డా. నిమ్మల రామానాయుడు గారి ఆధ్వర్యంలో గోదావరి నీటి వృధాను అరికట్టడానికి ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాల్లో 50 లక్షల ఎకరాలు ఆయకట్టు స్థిరీకరణకు ఉపయోగపడే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 15,000 కోట్ల రూపాయలు నిధులు సాధించి ప్రోజెక్టు ను 194 టీ.ఎం.సీ. లు 45.72 మీటర్ల ఎత్తులో పూర్తిస్థాయిలో త్వరగా నిర్మించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవటం అభినందనీయం అన్నారు.

# ఆర్ ఎఫ్ ఆర్టీఐ మండల కన్వీనర్ గా అట్లూరు తిరుపాలు

**అమరావతి మే15 సూర్య న్యూస్** రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ అట్లూరు మండల కన్వీనర్ గా జర్నలిస్ట్ అట్లూరు తిరుపాలు ను నీయమించినట్లు ఆర్ ఎఫ్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీచేశారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటి రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ లో సభ్యులుగా చేరినందుకు సంతోషం అన్నారు దేశంలో అవినీతి కలుపు మొక్కలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వాటి నిర్మూలన దిశగా అవినీతి రహిత సమాజం కోసం పాటుపడాలని, దేశం అభివృద్ధి చెందాలంటే అవినీతి అంతం కావాలన్నారు. సమాజంలో మార్పు దిశగా ఆర్ ఎఫ్ ఆర్టీఐ పని చేస్తుందని అన్నారు. సమాచార హక్కుచట్టం,లోకాయుక్త, మానవహక్కుల పై అవగాహన కల్పించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కడపజిల్లా బద్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆర్ ఎఫ్ ఆర్టీఐ విస్తరణకు కృషి చేయాలని తిరుపాలు కు బాధ్యతలు అప్పగించారు. ప్రశ్నించే ధైర్యం,పోరాడే పటిమ కలిగిన వారికి రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ స్వాగతం పలుకుతుందన్నారు.

# నెల్లూరు రూరల్ అభివృద్ధికి చిరునామా ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు మే 15 సూర్య న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 339 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో రాష్ట్రమంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, జిల్లా కలెక్టర్ ఒ .ఆనంద్, నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరు స్రవంతి, టీడీపీ నాయకులు గిరిధర్‌రెడ్డి తదితరులతో కలిసి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా భారీగా చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి.. ఈ సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డులో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల జాతరలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.





నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చిన ఏకైక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అని కొనియాడారు. రూ.41 కోట్లతో 339 అభివృద్ధి పనులు కేవలం 60 రోజుల్లోనే పూర్తి చేయడం గొప్ప విషయమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల్లోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ.231 కోట్లు సాధించడం చిన్న విషయం కాదన్నారు. శ్రీధర్‌రెడ్డి అనుకుంటే తప్పకుండా సాధించి తీరతాడని చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఉన్నతస్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో శ్రమిస్తున్నారని, ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేసి పరిశ్రమలు వచ్చే అవకాశం కల్పించారన్నారు. ఇటీవల రూరల్ లోని ఆమంచర్లలో 60 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్క్‌కు శంకుస్థాపన చేశారన్నారు. వీటి ద్వారా స్థానికంగా వేలాదిమందికి ఉద్యోగాలు దొరుకుతాయని వివరించారు.ఈ సందర్భంగా వేదికపై ఉన్న జిల్లా కలెక్టర్‌కు ఎంపీ వేమిరెడ్డి ఈఎస్ఐ హాస్పిటల్ సిబ్బందికి వసతి ఏర్పాటుకు ఒక ఎకరా స్థలం అవసరమని తెలిపారు. హాస్పిటల్ నిర్మాణానికి స్థలం ఉందని, సిబ్బందికి వసతికి ఏర్పాటుకు స్థలాభావం ఉందన్నారు. తమరు పరిశీలించి ఎకరా స్థలం పరిశీలించి తెలియజేయాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ స్థలాన్ని పరిశీలించి తమ దృష్టికి తెస్తామని తెలిపారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## తెడ్డుపాడులో ఉజ్జీవ...
# సువార్త మహాసభలు

**ఉదయగిరి మే 15 సూర్య న్యూస్** మండల పరిధిలోని తెడ్డుపాడు ఎస్సీ కాలనీలో గురువారం మొదలైన క్రైస్తవ ఉజ్జీవ సువార్త మహాసభలను మూడు రోజుల పాటు




జరుగనున్న సందర్భంగా ప్రతి ఒక్కరు పాల్గొని ఉజ్జీవ సువార్త మహా సభలను విజయవంతం చేయాలని తెలుగు బాప్టిస్ట్ చర్చి కమిటీ సభ్యులు, ప్రెసిడెంట్ బి.ఎఫ్రాతా, సెక్రటరీ టి.చిన్న బాబు. టి.వందనం పాస్టర్ ఆనందరావు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవుని కృపను బట్టి ఈ ఉజ్జీవ సువార్త మహాసభలు ప్రతి సంవత్సరం మే నెలలో నిర్వహిస్తామని అన్నారు .అలాగే ఈ కార్యక్రమానికి దైవ వర్తమానాన్ని అందించడానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు మరియు గుంటూరు కి చెందిన దైవసేవకులు బ్రదర్ వై.యేసుబాబు, బ్రదర్ బెంజిమెన్, ఆనందరావు పాల్గొని బైబిల్ విశిష్టతను మరియు శాంతి సందేశాన్ని సభలకు వచ్చిన విశ్వాసులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ ఉజ్జీవ సువార్త మహాసభలకు మండలంలోని పలు గ్రామాల నుంచి సుమారు 400 నుండి 500 మంది క్రైస్తవ సోదరులు ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు.అనంతరం యువకులు ప్రార్ధన మందిరాన్ని ప్రత్యేక విద్యుద్దీపాలతో అలంకరించారు.

## జర్నలిస్టులు అక్రిడిటేషన్
# నిబంధనలపై సబ్ కమిటీ

**అమరావతి మే15 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లోని వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల నిబంధనలపై అధ్యయనం చేయడానికి రాష్ట్రప్రభుత్వం మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది.ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేరశారు.ఈ సబ్ కమిటీలో మంత్రులు పార్థసారథి, కందుల దుర్గేష్, పయ్యావుల కేశవ్ లు ఉంటారు.క్యాబినెట్ సబ్ కమిటీ నియమించడంతో ప్రస్తుతం ఉన్న ప్రెస్ అక్రిడిటేషన్ల గడువు(ఎక్స్ టెన్షన్) పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం జీఓ నెంబరు 38 ద్వారా చిన్న, స్థానిక పత్రికలను పూర్తిగా నిర్వీర్యం చేసేసింది. వర్కింగ్ జర్నలిస్టులకి ప్రెస్ అక్రిడిటేషన్ తీసుకోవడానికి భర్తీచేయలేనన్ని నిబంధనలు పెట్టింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత చిన్న, స్థానిక పత్రికలకు వెసులు బాటు కల్పించింది. ప్రభుత్వ ప్రకటనలు కూడా విడుదల చేస్తున్నది. జర్నలిస్టు అభ్యర్ధనపై ప్రెస్ అక్రిడిటేషన్ రూల్స్ అండ్ రెగ్యులైజేషన్స్ మార్చి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో వర్కింగ్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు అడుగులు వేస్తున్నది. గత క్యాబినెట్ లో చర్చకు వచ్చిన అంశాలకు నేడు కార్యరూపం దాల్చడం విశేషం.అయితే ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడుస్తున్నా కొత్త అక్రిడిటేషన్లు రాకపోవడంపై జర్నలిస్టులు కాస్త ఇబ్బంది పడుతున్నారు. అయితే కూటమీ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు కూడా ఇస్తామని చెప్పడం, దానికి ప్రెస్ అక్రిడిటేషన్ నిబంధన కూడా ఉండటంతో అన్నింటినీ ఒకేసారి అమలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం కార్యాచరణ మొదలు పెట్టినట్టుగా కనిపిస్తున్నది. నూతన అక్రిడిటేషన్ కు సంబంధించిన కొత్త విధివిధానాలు రూపొందించడానికి సమయం పడుతున్నందున మరో మూడు నెలలు అక్రిడిటేషన్ కార్డులు పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## వెలిగల్లు గ్రామంలో...
# అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం

**వెలుగల్లు గ్రామంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి**

**వెలుగులు గ్రామ ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించిన మంత్రి**

**పలువురు టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లిన మంత్రివర్యులు**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**అన్నమయ్య బ్యూరో మే 15 సూర్య న్యూస్ :** వెలుగల్లు గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి







మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గాలివీడు మండలం, వెలిగల్లు గ్రామంలో విస్తృతంగా పర్యటిం చారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో అభివృద్ధికి నోచుకోని వెలిగల్లు గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ గ్రామంలో సరైన రోడ్లు, డ్రైనేజీ కాలవలు, వీధిలైట్లు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలవలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వెలిగల్లు గ్రామ ప్రజలు సమర్పించిన అర్జీలను మంత్రి వర్యులు అక్కడికక్కడే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడం జరిగింది. అనంతరం పలువురు టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరిని పేరుపేరునా పిలిచి ఆప్యాయంగా పలకరించారు.

## త్రాగునీటి సమస్యపై దృష్టి సారించండి: డీఎల్ పీఓ



**నందవరం మే 15 సూర్య న్యూస్ :** మండలం లోని అన్ని గ్రామాల్లో నెలకొన్న త్రాగునీటి సమస్యపై అధికారులు దృష్టి సారించాలని డిఎల్పిఓ నూర్జహాన్ అన్నారు. గురువారం నందవరం లో స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ పుల్లయ్య, పిఓపిఆర్డి సందీప్ ,ఆధ్వర్యంలో అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వేసవిని దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామ పంచాయతీలలో త్రాగునీటి సమస్యలు తలెత్తనివ్వకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,ఎక్కడైనా నీటి కొరత తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం త్రాగునీటి సరఫరా గ్రామాలలో అందించాలని అన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుద్ధంపై కూడా అదృష్ట సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విజయలక్ష్మి ,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మా పై అసత్య ఆరోపణలు తగదు

**- కోడిపల్లి టిడిపి నాయకులు**

**హిందూపురం మే 15సూర్య న్యూస్ :** నియోజకవర్గం లో లేపాక్షి మండలం కోడిపల్లి గ్రామానికి చెందిన బాబా ఫకృద్దీన్ దంపతులు ఆదివారం విలేకరుల సమావేశంనిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా నా పై చేసిన ఆరోపణ ల్లో వాస్తవం లేదని, గ్రామంలో ఘర్షణలకు పాల్పడి హత్యాయత్నం చేసిన వారిపై పోలీసులు దర్యాప్తు చేసి రిమాండ్ కు పంపగా ప్రతి పక్ష పార్టీ మెప్పు కోసం రాజకీయ రంగు పూస్తున్నారని ఆ గ్రామ టిడిపి నాయకులు తెలిపారు.ఈ మేరకు ఎంపీటీసీ గంగాధర్, మాజీ సర్పంచ్ నాగరాజు, గ్రామస్తులు శ్రీకంత్, అరవింద్, శివమ్మ తదితరులు హిందూపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు



నాలుగు నెలల క్రితం బాబా ఫక్రోద్దీన్ కుమారుడు దాదా ఖలందర్ అదే గ్రామానికి చెందిన నాగరాజు కుమార్తె ను ప్రేమ పేరుతో తీసుకెళ్లాడన్నారు. ఈ విషయం తెలిసి గ్రామస్తులు అందరు కలిసి వారిని తీసుకోచ్చి ఇరు కుటుంబాలను నచ్చజెప్పి ఎవరి ఇంటికి వారిని పంపామన్నారు. దీనిపై వారు కక్ష కట్టుకుని శ్రీకాంత్ పై హత్యాయత్నం చేయడం తో పోలీసులు రిమాండ్ పంపించారు. అయితే ఈ విషయాన్ని లేని ఆరోపణలను చేయడంతో పాటు గ్రామంలో నివాసం లేని వారిపై కూడా ఆరోపణలు చేర్చారన్నారు. గ్రామంలో ఏలాంటి గొడవలు జరిగిన బాబా ఫక్రోద్దీన కుమారులు ముందు ఉంటారన్నారు.. ఇప్పటికే వారిపై లేపాక్షి పోలీస్ స్టేషన్ లో పలు కేసులు ఉన్నాయన్నారు. ఇప్పటికే పలు మార్లు పోలీసులు బైండొవర్ చేశారన్నారు. వారి అరెస్టుకు టిడిపి నాయకులకు ఏలాంటి సంబందం లేదన్నారు.ఈ సమావేశంలో గ్రామస్తులు బాబురెడ్డి,లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య భద్రతకు...
# ఎన్సిడీసీ 3.0 సర్వే


**హాలహర్వి మే 15సూర్య న్యూస్:** ప్రజలు ఆరోగ్య భద్రతకు వైద్య ఆరోగ్య శాఖ ఎన్ సీ డీ సీ 3.0 సర్వే నిర్వహిస్తుందని డిప్యూటీ డీఎం హెచ్ ఓ పత్తికోండ డీవిజన్ అధికారి



రఘురామ రెడ్డి అన్నారు. గురువారం మండలం హర్థగేరి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే యేక్క ముఖ్య ఉద్దేశం ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య పరిక్షలకు నిర్వహించి ఏదైనా సమస్య ఉంటే ముందుగానే గుర్తించి దానికి సేవలదించిడమే అన్నారు.ఇంటీంటి సర్వే వేగవంతంగా చేయాలని సూచించారు.సిజనల్ వ్యాధిలు కాలం వేసవి తర్వాత వాతావరణంలో జరిగే మార్పులు ఎడతేరపీ లేని వర్షాలు,వాటి వల్ల నిల్వ ఉండే నీటీలో దోమలు ఆవాసాలు ఏర్పరుచుకోవడం రోడ్లు పై మురుగు నీరు ఉండటం.ఇలా రకరకాల కారణాల వల్ల సిజినల్ వ్యాధులు జలుబు ,జ్వరం టైఫాయిడ్,మలేరియా ,డేంగ్యూ , విరేచనాలు,వాంతులు ఇలా రకరకాల ఇన్ఫెక్షన్ వ్యాప్తి చేందుతాయని సూచించారు.మన శరీరంలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటమే.వాతవరణం మారడం వల్ల ఆనోరోగ్యం రావాడు సహజమే అన్నారు.ఆనంతరం ఏ ఎన్ ములకు నూతన బైయిమేట్రీకులు అందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాధర్,ఈరన్న,పిహెచ్ఎన్ పద్మలలిత,ఎంపిహేచ్ఈఓ మేహన్,ఎంపిహెచ్ఎస్ చిట్టి ,ఎఏన్ ములు మరియు పీ హెచ్ సీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ చారాల అధ్యక్షులుగా...
# విజయభాస్కర్ రెడ్డి ఏకగ్రీవం

**చౌడేపల్లి మే 15 సూర్య న్యూస్ :** మండలం లోని చారాల గ్రామ పంచాయతీ తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు ఎన్నిక మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) అధ్యక్షతన గ్రామ



కమిటీ నియామక ప్రక్రియ విజయవంతంగా జరిగింది.చారాల గ్రామ పంచాయతీ అధ్యక్షులుగా రెడ్డివారి విజయభాస్కర్ రెడ్డి ఏకగ్రీవం,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మాకు అప్పగించిన బాద్యతలను శ్రద్ధాశక్తిలతో పని చేసి పార్టీకి నాయకులకు మంచిపేరు తెస్తానని తెలియజేసారు.అనంతరం చల్లా రామచంద్రారెడ్డికి, రమేష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. కార్యక్రమములో మండల నాయకులు బోయకొండ సుబ్బు,ఫణి, నారాయణరెడ్డి,రెడ్డి,సోము,మణి,ముస్లిం సోదరులు కార్యకర్తలు పాల్గొన్నారు.మండలతెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మే 20న దేశవ్యాప్త సమ్మెను...
# జయప్రదం చేయండి : సిఐటియు


**ఎన్టీఆర్ బ్యూరో మే15 సూర్య న్యూస్ :** జిల్లా లో వత్సవాయి మే 20 న దేశవ్యాప్త సమ్మెను ఏప్రదం చేయండి వత్సవాయి సిఐటియు మండల కార్యదర్శి బి.రాము అన్నారు ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమబోర్డును పనిచేయించి పథకాలు అమలు చేయాలని గత 6 సంవత్సరాలుగా ఆందోళనలు చేస్తున్నాము. దేశవ్యాప్తంగా కార్మికులకు అమలవుతున్న పలు కార్మికచట్టాలను మోడీ ప్రభుత్వం యజమాన్యాలకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా 4 లేబర్ కోడ్స్ గా మార్చిందని ఇవి అమలయితే సంక్షేమబోర్డులు ఎ నిర్వీర్యం అవుతాయి. అందువల్ల మన సంక్షేమబోర్డు రక్షణ కోసం, దేశవ్యాప్తంగా లేబర్ కోడ్స్ రద్దు కోసం కేంద్ర కార్మికసంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మే20న జరిగే దేశవ్యాప్తసమ్మెలో జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు పనిబంద్ చేసి పాల్గొనాలని, ఆ రోజు పట్టణ, మండల కేంద్రాల్లో జరిగే ప్రదర్శన, సభలను జయప్రదం చేయలని. భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు కేరళ రాష్ట్రంలో మినహా మిగిలిన రాష్ట్రాల్లో అరకొరగానే అమలుచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను మొత్తంగా ఆపేస్తూ ప్రభుత్వం 12, 14 మెమో ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తేబోతున్న లేబర్ కోడ్లు అమలులోకి వస్తే దేశవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు మొత్తంగా ఆగిపోతాయి. సంవత్సరాలు తరబడి పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డులు నిర్వీర్యం కాకుడదంటే కేంద్రం తెస్తున్న లేబర్ కోడ్స్ అమలులోకి రాకుండా కార్మికులు పోరాడాలి.సంక్షేమ పథకాలు అమలు చెయ్యడానికి వీలుగా ఏర్పాటుచేసిన చెస్ చట్టం నీరుగారిపోతుంది. గతంలో 10 లక్షలు పైబడి నిర్మాణ వ్యయం ఉన్న యజమానులు ఒక శాతం సెస్ కార్మిక సంక్షేమ పథకాలు అమలు చేయటానికి వీలుగా వెల్ఫేర్ బోర్డుకి చెల్లించేవారు కేంద్రం తెస్తున్న కొత్త లేబర్ కోడ్స్ లో 10 లక్షల రూపాయల నిర్మాణ వ్యయాన్ని 50 లక్షలు రూపాయలకు పెంచాలని ప్రతిపాదించాలని నిర్మాణం ఎంత ఉన్నదనేది ఎటువంటి ప్రమాణికలు లేకుండా యజమాని సొంతంగానే ప్రకటించుకునే స్వేచ్ఛను కేంద్ర ప్రభుత్వం కల్పించబోతుందని. ఈ చట్టాల అమల్లోకి వస్తే సంక్షేమ బోర్డులు నిర్వీర్యం అయిపోతాయని వెంటనే కేంద్రంతో లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్.నాగుల్ మీరా టి.ప్రసాదు,జానీ,లాల్ మియా, ముజ్ఫర్, గురవయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు,ఏసుపాదం కాసిం తదితరులు పాల్గొన్నారు.

## నిఖా వేడుకలలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అన్నమయ్య బ్యూరో మే 15సూర్య న్యూస్** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రాయచోటి పట్టణం, అమీర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన నిఖా వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పెళ్లి వారు



మంత్రివర్యులకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలుకులు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## నిబంధనలను అతిక్రమించి ఖనిజ సంపద..
# కొల్లగొడుతున్నారు

**- ఎంపిటిసి ముళ్ళపాటి ఈశ్వర్ రాజు**

**శ్వాస కోస, క్యాన్సర్, డయాలసిస్ బాధ్యులుగా నష్టపోతున్నాం- కొత్తపల్లి గ్రామ ప్రజలు**

**రైల్వే కోడూరు మే 15 సూర్య న్యూస్:** కాలుష్య కోరల్లో రోగాల పారిన పడి మా గ్రామ ప్రజలు మేము అనారోగ్యంతో తీవ్రంగా నష్టపోతున్నామని గోవిందం పల్లి కొత్తపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ ముల్లపాటి ఈశ్వర్ రాజు ఏపీ పొల్యూషన్ విజయవాడ కేంద్రం మరియు జోనల్ కాలుష్య నియంత్రణ కార్యాలయం కర్నూలు ఉమ్మడి కడప జిల్లా పొల్యూషన్ కంట్రోల్ అధికారి కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయాలలో ఇచ్చిన వినతుల మేరకు సంయుక్త జిల్లాల పర్యావరణ శాఖ ఇంజనీరింగ్ అధికారి సుధా కురుబ పర్యావరణ సహాయక ఇంజనీర్ అనిల్ కుమార్ రెడ్డి గోవిందం పల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామ పరిసరాలలో ఉండే మైనింగ్ కార్యకలాపాలును నిర్వహించే కంపెనీలు క్రసర్ను గురువారం పరిశీలించి పరిశీలించారు ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామ ప్రజలకు కాలుష్య కారణంగా క్యాన్సర్ శ్వాసకోస వ్యాధులు తో డయాలసిస్ బాధితులుగా మిగులుతున్నారని గ్రామస్తులు ఇచ్చిన నివేదిక ఆధారంగా





పరిశీలన చేసి వాస్తవాలను తెలుసుకున్నామని నిబంధనలో అతిక్రమించి మైనింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తున్న పలు మైనింగ్ కంపెనీలు, క్రసర్లను గుర్తించామని ఆయా ప్రసాద్ నిర్వాహక మరియు మైనింగ్ రవాణా సాగిస్తున్న కంపెనీల రవాణా మైనింగ్ కార్యకలాపాలు నిలిపివేయాలని ఆదేశించడం జరిగిందని అలా కాదని యధావిధిగా మైనింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తే గ్రామస్తులు తమకు తెలియజేస్తే ఆయా కంపెనీల ను క్రసర్లను స్పీచ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ ముల్లపాటి ఈశ్వర్, రాజు, చందర్, రాజు, కేశవరాజు, సుబ్బరాజు, చంగల్ రాజు, హరి మనీ గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 16 మే, 2025

## ఆర్థిక సంఘ ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న
# మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

**జగ్గయ్యపేట మే15 సూర్య న్యూస్ :** మున్సిపాలిటీ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తిరుపతి తాజ్ హెూటల్ లో గురువారం జరిగిన 16వ ఆర్థిక సంఘ సమావేశంలో



పాల్గొన్నారు.ప్రతినిధి డాక్టర్ సౌమ్య కంతి గోష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో స్థానిక సంస్థల బలోపేతానికి, నిధుల సరైన వినియోగానికి సంబంధించిన కీలక అంశాలను చర్చించారు.రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న పట్టణాల హితాన్ని దృష్టిలో పెట్టుకుని,జగ్గయ్యపేట మున్సిపాలిటీ తరపున సూచనలు, అభ్యర్థనలు ఆర్థిక సంఘానికి అందజేశారు. నిధుల కేటాయింపు 60:40 టైడ్:అన్‌టైడ్ నిష్పత్తిని పునఃపరిశీలించాలని, సౌర విద్యుత్ ప్రోత్సాహకాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల అమలు చేయాలని,సామర్థ్యాభివృద్ధికి నిధుల కేటాయింపు చేయాలని,.డంపింగ్ యార్డ్ లు స్మశాన వాటికలు స్థలాల కొనుగోలు నిమిత్తం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు.హెడ్ వాటర్ వర్క్స్, వాటర్ ట్యాంకర్ల నిర్వహణ, పారిశుద్ధ్య వాహనాల మరమ్మత్తులు, నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ నిధులను కేటాయించాలని సంఘానికి విన్నవించారు.ఈ కార్యక్రమంలో సీడీఎమ్ఏ సంపత్ కుమార్, గౌతం అల్లాడ, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు రైల్వే పాఠశాల విద్యార్థులకు
# సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ మంజూరు

**భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ కృషి**

**గుంతకల్లు మే 15 సూర్య న్యూస్ :** గుంతకల్లు రైల్వే పాఠశాలకు చెందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ అందజేయుటకు



ప్రభుత్వం ద్వారా అనుమతి లభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు తెలియజేశారు.ఈ పాఠశాలకు ఇలాంటి సౌకర్యం ఇవ్వడం ద్వారా ఎక్కువమంది పేద విద్యార్థులు చదువు తున్నందున వారికి కూడా కిట్స్ (డ్రెస్సులు ,బుక్స్, షూ, టై,బెల్ట్ అందచేయడం జరుగుతుంది. ఈ పాఠశాల విద్యార్థులకు కూడా ఇవ్వవలెనని ఎమ్మెల్సీ మరియు రైల్వే కమిటీ మెంబర్ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ,విద్యాశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కి సంబంధిత మంత్రి నారా లోకేష్ కి తెలియ చేసి మంజూరు చేసినట్లు తెలిసినది.ఈ సౌకర్యం కలుగజేసినందుకు ఉపాధ్యాయ నాయకులు డాక్టర్ సందె మాధవరావు విద్యార్థి నాయకులు నవీన్ ఎమ్మెల్సీ కి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి కి ,ఎమ్మెల్సీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజల కష్టాలు వింటూ...టీ షాప్‌లో
# టి సేవిస్తున్న మంత్రి

**మంత్రి హెూదాలో సాధారణ వ్యక్తిలా టీ కొట్టులో**

**ప్రజలతో మమేకమై ఎక్కువ సమయం ప్రజా సమస్యలకే కేటాయించిన మంత్రి**

**అన్నమయ్య బ్యూరో మే15 సూర్య న్యూస్** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం ఉదయం మదనపల్లి మండలం, కర్ణాటక ఆంధ్ర





బార్డర్ నందు గల ఒక టీ కొట్టులో ప్రజల కష్టాలు వింటూ... టీ షాప్ లో టి సేవిస్తూ అన్ని వర్గాల ప్రజతో మమేకమయ్యారు. మంత్రి వర్యులు తమ పర్యటనలో భాగంగా ఎక్కడికి వెళ్లినా ఎక్కువ సమయం పేదలకే కేటాయించి బాధితుల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నారు.మంత్రి సాదాసీదా స్వభావంతో, ఎటువంటి ఆర్భాటం లేకుండా సాధారణ ప్రజల మధ్య కాలం గడపడం, వారి అభిప్రాయాలు వినడం ఈ పర్యటనలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. టీ షాప్ లో మంత్రిని చూసిన స్థానికులు ఆశ్చర్యపోయారు. కొందరు ఆయనతో సెల్ఫీలు తీసుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సన్నివేశాన్ని చూస్తే మంత్రివర్యులు ఎక్కువగా ప్రజల మధ్య ఉండటం వారి మాటలు వినడం, వారి సమస్యలు నేరుగా తెలుసుకోవడంతోపలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లేకపోయినా
# కొత్త రేషన్ కార్డులు జారీ

**జగ్గంపేట మే 15 సూర్య న్యూస్:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం,



తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్న విషయం అందరికీ తెలిసిన విషయమే అయితే వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కావాలని ప్రభుత్వ నిబంధన విధించడంతో అందరూ చాలా ఇబ్బంది గురవుతున్నారని దాన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్రంలో శాసనసభ్యులు కూడా ఈ విషయం వల్ల అందరికీ మ్యారేజ్ సర్టిఫికెట్స్ తీసుకోవడం ఖర్చుతో కూడుకున్న విషయంగా పరిగణించి దీనిని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని అందులో భాగంగా కొత్త కార్డులు తీసుకునేవారు మ్యారేజ్ సర్టిఫికెట్ దరఖాస్తు తో పొందు పరచవలసిన అవసరం లేదని వీఆర్వో సర్టిఫై చేస్తే సరిపోతుందని తెలియజేశారు. ప్రభుత్వం ట్రాన్స్ జెండర్ కూడా కొత్త కార్డులు జారీ చేస్తుందని టిడిపి నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రేఖ బుల్లి రాజు, టిడిపి విభిన్న ప్రతిభవంతుల జిల్లా అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, జగ్గంపేట టౌన్ తెలుగు యువత అధ్యక్షులు కొండ్రోతు శ్రీను, క్లస్టర్ కో కన్వీనర్ కొల్లు రామకృష్ణ, దాట్ల సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కోనసీమ జిల్లాలో మరో...
# లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయండి

**పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో భేటీలో వినతి పత్రంతో కోరిన ఎంపీ హరీష్ బాలయోగి**

**కోనసీమ /అమలాపురం బ్యూరో మే 15 సూర్య న్యూస్:** రైతుల పక్షపాతి అయిన కూటమి ప్రభుత్వం వారిని అండగా నిలిచేందుకు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి మరో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను కోరారు.విజయవాడ లోని మంత్రి కార్యాలయంలో మనోహర్ తో హరీష్ భేటీ అయ్యి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ రబీ సీజన్లో 1.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఇటీవల కాకినాడలో జరిగిన సమావేశంలో మంత్రి నాదెండ్లను కలిసిన జిల్లా ఎమ్మెల్యేల కోరిక మేరకు మరో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు



చేసేందుకు అంగీకరించిన విషయం తెలిసిందేనని చెప్పారు.కానీ రైతుల వద్ద ఇంకా ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని కావునా కోనసీమ జిల్లాలో మరో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించాలని ఎంపీ హరీష్ మంత్రి మనోహర్ ను కోరినట్లు చెప్పారు. ఈ విషయమై మంత్రి సానుకూలంగా స్పందించారని హరీష్ తెలిపారు.రైతుల నుంచి మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసిన 24 గంటల లోపే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అని హరీష్ వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

## అనాథ పిల్లల మధ్యలో పుట్టినరోజు వేడుకలు చేసుకున్న
# జోడాల పునీత్

**తాళ్లపూడి మే 15 సూర్య న్యూస్ :** పుట్టిన రోజు చేసుకోవడానికి అవకాశం లేని తల్లిదండ్రులు లేని అనాధ పిల్లల మధ్య జోడాల పునీత్ పవన్ పుట్టిన రోజు వేడుకలు




జరిపినట్లు ఏ.ఎస్. ఓ జోడాల వెంకట్ అన్నారు మా కుటుంబం లో జరుపుకునే ప్రతీ వేడుక వృద్ధాశ్రమం లో గాని, వికలాంగుల ఆశ్రమం లో గానీ, హాస్టల్ విద్యార్థుల మధ్య గాని,అనాధ పిల్లల మధ్య జరుపుకుంటూ సమాజం లో వారికి కూడా ఆనందాన్ని ఇవ్వాలి అనే సదుద్దేశం ఉంది అని అన్నారు పిల్లలకు అవసరమైన సబ్బులు,పేస్ట్ లు, బ్రేషస్, నాలుక బద్దలు, బట్టలు ఉతుక్కోవడానికి వాషింగ్ పౌడర్, లిక్విడ్స్ స్నాక్స్ మొత్తం 4 వేల విలువ చేసే వస్తువులు అందించుట జరిగినది అని జోడాల వెంకట్ అన్నారు కొవ్వూరు లోని మదర్ థెరిసా చిల్డ్రన్ హెూమ్ లో పిల్లలతో కలసి ఆనందాన్ని పంచుకున్నట్లు ఆయన తెలిపారు నిర్వాహకులు అయిన విజయ కుమార్ బేతాళ మాట్లాడుతూ మంచి పని చేస్తున్న మీ కుటుంబానికి దేవుని దీవెనలు ఉండాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో జోడాల రమాదేవి, వరలక్ష్మి, రుచీర్ , అత్త స్వాతి, పిల్లలు కీర్తన, అనూష,షర్మిల తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్
# 75వ జన్మదిన వేడుకలు

**నంద్యాల మే 15 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నంద్యాల శాసనసభ్యులు ఎన్ఎండి ఫరూక్ 75 వ జన్మదిన వేడుకలు నంద్యాలలో వైభవంగా నిర్వహించడం జరిగింది.స్థానిక నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ





కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి పార్టీల నేతలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు మరియు పట్టణ ప్రజలు హాజరై ఆయనకు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ పట్ల అభిమానంతో అభిమానులు కేక్ కట్ చేసి ఎన్ఎండి ఫరూక్ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ భగవంతుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా జన్మదినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.అదే విధంగా సేవా కార్యక్రమాల క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ప్రభుత్వాసుపత్రిలో, వైయస్ఆర్ నగర్ నందు, పరివర్తన లైఫ్ సెంటర్, మరియు అంధుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించ బడ్డాయి. అలాగే రోగులకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు ,అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**జగ్గయ్యపేట మే15 సూర్య న్యూస్ :** వత్సవాయి మండలం లింగాల మున్నేటి బ్రిడ్జిమరమ్మతులు జరుగుతున్నాయి. అందువల్ల వాహనాలను వత్సవాయి నుండి పెనుగంచిప్రోలు వైపుకి మళ్లించారు. పెద్ద వాహనాలు అధికముగా రావడంతో పోలంపల్లి



గ్రామవాసి రంగా రాజేశ్వరి బ్యాంకుకి వెళ్లి వస్తూ ఉండగా సింగల్ రోడ్డు కావడంతో లారీ బైకుని తగిలింది.మహిళ లారీ వైపు కింద పడటంతో లారీ వెనక టైరు తల పైకి ఎక్కి వెంటనే సంఘటన స్థలంలోనే మృతి చెందింది ఈమెకు రెండుసంవత్సరాల బాబు.ప్రస్తుతం ఏదు నెలల గర్భవతి.

## మోడల్ ప్రైమరీ పాఠశాలగా
# మార్పు చేయాలి

**ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేత**

**పార్వతీపురం మే 15 సూర్య న్యూస్:** మండలం లో పెదమరికి గ్రామపంచాయతీ కొత్తఊరు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా మార్పు



చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్రను కోరారు.ఈ మేరకు గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. 2024 -25 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో 42 మంది విద్యార్థులు చదువుతున్నారని, 2025 మే నెల నాటికి మరో 8 మంది చేరి మొత్తం 48 మందికి పైగా విద్యార్థులు చదవబోతున్నారన్నారు. కావున ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణం ప్రకారం కొత్తఊరు పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా మార్పు చేయాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే విజయచంద్ర స్పందిస్తూ.. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పెద్ద కంబలూరులో దేవాలయ భూముల
# కౌలు వేలం పాటలు

**వేలం పాటలను నిర్వహిస్తున్న అధికారులు**

**రుద్రవరం మే 15 సూర్య న్యూస్** మండలంలోని పెద్దకంబలూరు గ్రామంలో గురువారం దేవాలయ భూముల కౌ లు వేలంపాటలు నిర్వహించారు. దేవాలయ ఇన్స్పెక్టర్ వేణునాథ రెడ్డి




ఆధ్వర్యంలో కార్యనిర్వాహణాధికారి రామాంజనేయ శర్మ భూముల వేలంపాట నిర్వహించారు. ఆంజనేయ స్వామి దేవాలయం సంబంధించి 22.96 ఎకరాల భూములు ఉండగా 2025 2026 సంవత్సరంకు భూములు కౌ లు సంబంధించి వేలంపాట నిర్వహించగా ఈ ఏడాది రూ 3,44000 రాగ ఏడాది రూ 3,58000 రాగ ఈ ఏడాది రూ 14000 ఆదాయం తగ్గింది. ఈ వేలం పాటలో దేవాదాయ శాఖ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మద్దికేరలో డాక్టర్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ

**అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం ...అఖిలపక్ష నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు**

**రాయలసీమ కోఆర్డినేటర్ మే 15 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా మద్దికేర మండలం , మద్దికేర గ్రామం నందు గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య ఆవిష్కరణ చేపట్టారు. ఆ గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజల సహకారంతో ప్రజాప్రతినిధుల సహకారంతో మద్దికేర గ్రామం నడిబొడ్డు నందు పోలీస్ స్టేషన్ ప్రక్కన భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ








జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వక్తగా శ్రీ నారగోని , హైదరాబాద్ మరియు అతిథులుగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవెల్ స్వామిదాస్ మాదిగ, బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం , మద్దికేర మండలం తాసిల్దార్, మరియు ఎంపీడీవో ఎంపీపీ అనిత యాదవ్ , మద్దికేర గ్రామ సర్పంచ్ సుహాసిని , పత్తికొండ తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపాల్, స్థానిక జడ్పిటిసి సభ్యులు మురళీధర్ రెడ్డి ఎంపీటీసీ , తెలుగుదేశం మద్దికేర నాయకులు ధనుంజయ్ యాదవ్ ఎంఆర్పిఎస్ మద్దికేర మండల అధ్యక్షులు బి ఆనంద్ ,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ డివిజనల్ ఇంజనీర్ పారా ప్రసాద్ , ఎస్సీ ఎస్టీ రైల్వే అసోసియేషన్ సభ్యులు ఆర్ రామకృష్ణ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా నాయకులు పారా రాఘవేంద్ర,, అనంతపురం జిల్లా బీఎస్పీ నాయకులు శ్రీనివాస్ రాజు , స్థానిక ఎమ్మార్పీఎస్ మద్దికేర గ్రామ నాయకులు ఆంజనేయులు ఎంపీటీసీ ఆంజనేయులు ఈ విగ్రహావిష్కరణలో స్థానిక గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అంతటినీ సభాధ్యక్షులుగా ఎస్సీ, ఎస్టీ రైల్వే అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీ కృష్ణ సాయి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సభలో వక్తలు మాట్లాడుతూ దశా దిశా నిర్దేశించిన మార్గదర్శి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు అణగారిన హక్కులకై అహర్నిశలు శ్రమించిన స్ఫూర్తి ప్రదాత జ్ఞాన జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ప్రజలందరూ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ఓటు హక్కును కల్పించిన మహెూన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన అడుగుజాడల్లో ఆయన ఆలోచన విధానాన్ని వర్ధిల్లుంపజేసే విధంగా నడుచుకునినప్పుడే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అంటూ వక్తలు ఆయనను కొనియాడారు అంతేకాదు ప్రపంచ మేధావి ఆసియా ఖండంలోనే మహెూన్నతమైన చదువులు చదివిన ఎన్నో డిగ్రీలు సంపాదించుకున్న ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయనను ఆయనకు జ్ఞాన జ్యోతి భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల ప్రధాత స్ఫూర్తిదాత అని వక్తలు కొనియాడారు.

# పొంగిన గజ్జహళ్లి పోతప్ప వంక

**అధిక వర్షంతో పొంగిన వాగు - వంక...రైతుల్లో హర్షం**

**హొళగుంద మే 15 సూర్య న్యూస్:-** మండలంలోని వందవాగిలి, గజ్జహళ్లి గ్రామాలలో గురువారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షం, కుండపోతగా కురిసి, వీధులన్నీ





జలమయంగా మారాయి. దీంతో గజ్జహళ్లి గ్రామంలోని శ్రీ పోతులింగేశ్వర స్వామి ఆలయం వెనుక భాగాన ఉన్న పోతప్ప వంక జలమయంగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తెల్లవారు జామున కురిసిన వర్షం కారణంగా గజ్జహళ్లి,వందవాగిలి, హొళగుంద, హెబ్బటం, చిన్నహ్యాట తదితర గ్రామాలలో కురిసిన వర్షానికి పొలాలలో నీరు నిలబడి పొలాల తో పాటు చిన్నచితక వాగులు, వంకలు సైతం జలకళను సంతరించు కున్నాయి. అయితే గజ్జహళ్ళి గ్రామంలో పోతప్పవంక ఉధృతంగా పారి వర్షపు నీటితో రాకపోకలకు అంతరాయంగా మారింది. అయితే తొలకరి చినుకులు ముందస్తుగా రావడంతో మండలంలోని పలు గ్రామాల రైతన్నలు హర్షం వ్యర్థం చేశారు.

## దేశం కోసం అగ్నివీర్ మురళీ నాయక్...

# ప్రాణ త్యాగం చేయడం గర్వకారణం

**దేశం మంచి జవాన్ ను కోల్పోయింది**

**వీర జవాన్ మురళీ నాయక్ కు నివాళులు అర్పించిన హాస్యనటుడు శివారెడ్డి**

**జవాన్ తల్లి కాళ్ళు మొక్కిన శివారెడ్డి**

**గోరంట్ల మే 15 సూర్య న్యూస్** భారత దేశం కోసం "అగ్నివీర్" వీర జవాన్ మూడావత్ మురళీ నాయక్ ప్రాణ త్యాగం చేయడం దేశానికే గర్వకారణ మని హాస్యనటుడు,మిమిక్రి







ఆర్టిస్ట్ శివారెడ్డి పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం లోని కల్లితండాకు చెందిన వీర జవాన్ మురళీ నాయక్ ఇటీవల జరిగిన సింధూర్ ఆపరేషన్ లో భాగంగా జమ్ము కాశ్మీర్ సరిహద్దులో పాకిస్తాన్ సైనికులు జరిపిన కాల్పుల్లో వీర మరణం పొందడం, ఈ లోటు దేశానికి,అటు తల్లిదండ్రుల కు తీర్చలేనిదని విచారం వ్యక్తం చేశారు, విషయం తెలుసుకున్న అనంతరం హైదరాబాద్ నుండి స్నేహితుడు యాడ్స్, పెయింటర్,ఆర్టిస్ట్ వాసుతో కలసి గురువారం మధ్యాహ్నం కల్లితం డా లోని మురళీ నాయక్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, అలాగే జవాన్ తల్లి జ్యోతి బాయితో ప్రగాఢ సానుభూతిని తెలిపారు, అదేవిధంగా దేశం కోసం ప్రాణాలు కోల్పోవడమనేది చెప్పలేనదని,కన్నీళ్లతో జ్యోతి బాయికి కాళ్ళు మొక్కారు,అనంతరం శివారెడ్డి మాట్లాడుతూ... ఒక్కగానొక్క కుమారుడు ఉన్నా దేశం కోసం సైన్యంలో, మిలట్రీ లో పంపడం,ధైర్యం చాలా గొప్పదని,సైనికులు,జవాన్ ల ప్రాణ త్యాగం వల్లే మనం మన కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా నిద్రపోతున్నామన్నారు, కళారంగం, క్రీడలు, ప్రేమ, దయాగుణం, ధైర్యం, దేశం పై భక్తి భావం కలిగిన వ్యక్తి మురళీ నాయక్ లేకపోవడం చాలా బాధా కరమన్నారు,ఒక్క కొడుకు మురళీ నాయక్ ను కోల్పోయిన ఆ తల్లి తండ్రి శ్రీరామ్ నాయక్ జ్యోతి బాయిలకువేలమందికొడుకులు,అన్నదమ్ములు,దేశం మొత్తం అండగా నిలబడి ఉన్నారని తెలిపారు,దేశం మంచి జవాన్ ను కోల్పోయింద న్నారు,ఇలాంటి జవాన్లు వేలాది మంది పుట్టాల న్నారు,ఇలాంటి కడుపు కోత ఏ తల్లికిరాకూడదని,దేవుడు ఆ కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని,ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు.దేశం కోసం జవాన్ గా వెళ్ళడం గర్వకారణంఆర్టిస్ట్, వాసు విద్యార్థి దశలోనేమురళి నాయక్ రైల్వేలో ఉద్యోగం సాధించినా...దేశ భక్తితో క్రమశిక్షణ కలిగిన, ధైర్యసాహసాలతో తల్లిదండ్రులను వదిలి దేశం కోసం జవాన్ గా వెళ్ళడం గర్వకారణం అన్నారు, ఇటీవల జరిగిన సింధూర్ ఆపరేషన్ లో భాగంగా జమ్ము కాశ్మీర్ సరిహద్దులో పాకిస్తాన్ సైనికులు జరిపిన కాల్పుల్లో మురళీ నాయక్ వీర మరణం పొందడం బాధాకరమన్నారు,ప్రతి ఒక్కరి గుండెలో స్థిరంగా నీలచిపోయారని,ఆయనకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మురళీ నాయక్ సైనికుడిగా చేతితో గీసిన చిత్ర పటం ఉట్టిపడేలా ఉన్న చిత్ర పటాన్ని జవాన్ తల్లి జ్యోతి బాయి కి అందజేశారు.ఈ కార్య క్రమంలో సర్పంచ్ వాసునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జ్వాలా పెయింట్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో

# బెల్లాల చెరువు టీం గెలుపు

**గోరంట్ల మే15 సూర్య న్యూస్:** పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో గోరంట్ల పట్టణంలో ఉండే జ్వాలా పెయింట్స్ అధినేత ప్రతాప్ ఆధ్వర్యంలో




జ్వాల పెయింట్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు, అందులో భాగంగా గురువారం బెల్లాల చెరువు టీం గోరంట్ల టీం ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు, బెల్లాల చెరువు టీం కెప్టెన్ రాజేష్, వైస్ కెప్టెన్ ప్రసాద్ విజేతగా నిలిచారు, మొదటి విజేతగా గెలుపొందిన టీం కి జ్వాల పెయింట్ ఆధ్వర్యంలో కప్ దానితోపాటు 30 వేల రూపాయల చెక్కును అంద జేశారు, రన్నర్స్ గోరంట్ల టీంకు కప్పుతో పాటు 15 వేల రూపాయల చెక్కును కెప్టెన్ నల్లబండ్ల శివ, అయిన రెండు టీం లకు అందజేశారు ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలుగుదేశం నాయకులు ఉమర్ ఖాన్, పసుపులేటి శ్రీనివాసులు, జ్వాల పెయింట్ అధినేత ప్రతాప్ ,పెద్దనపల్లి వెంకట్ రాజీవ్ కాలనీ చర్మాల రామాంజనేయులు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన జ్వాలాపెయింట్స్ ప్రతాప్ ను అతిథులు అభినందించారు, ఈ కార్యక్రమానికి వీక్షించడానికి పెద్ద ఎత్తున యువత తరలివచ్చారు.

## రెవిన్యూ, విద్యుత్ అధికారులపై విజిలెన్స్...

# విచారణ చేయాలి : కార్డ్స్ సంస్థ అధ్యక్షురాలు

**చౌడేపల్లి మే 15 సూర్య న్యూస్ :** సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ కార్యాలయం లో జరిగిన సాదారణ సమావేశం లో ఆ సంస్థ అధ్యక్షురాలు ఉత్తరాది గీత మాట్లాడుతూ చిత్తూరు జిల్లా,పెద్దపంజాణి మండలం, తాహశిల్దార్ కార్యాలయానికి రెండు భూ సమస్యల పైన సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ(కార్డ్స్) స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ పిర్యాదు చేశాడు.అందులో గల సారాంశం ఏమిటంటే పెద్దపంజాణి మండలం,రెవిన్యూ దాఖలా సర్వే నెంబర్ 466/1 నందు 3.78 ఎకరాలు మహాబూబ్ బీ పేరున కలదు.సదరు భూమిని ఎటువంటి డి.ఫాం పట్టా రద్దుపరచకుండా బషీరాబీ పేరున పట్టా ఇచ్చియున్నారు. అపతపుడు లేని రద్దు పరచిన ఆర్.ఓ.సి నెంబర్ ఇప్పుడెలా వచ్చినది.రెవిన్యూ అధికారులు ఏవిధంగా అసైన్మెంట్ పట్టా రద్దు పరుస్తారని, అంతే కాకుండా పెద్దపంజాణి మండలం, బట్టందొడ్డి రెవిన్యూ ధాఖలా సర్వేనెంబర్ 500/2బి నందు 4.28ఎకరాలు బసాపురంకు చెందిన భజంత్రి జమున పేరున 2000వ సంవత్సరం లో డి.ఫాం పట్టా ఇచ్చియున్నారు.సదరు భూమిని భజంత్రి జమున 2012 వ సంవత్సరం లో



చౌడేపల్లికి చెందిన ఉత్తరాది హరిప్రసాద్ భార్య ఉత్తరాది గీత కు శాస్వత విక్రయం చేసియున్నారు.ఐతే సదరు భూమిని వాళ్ళే సాగుచేసుకుంటుంటే శ్రీరామాపురం కు చెందిన కురబ వెంకట్రమణ కు 2018 లో కొనుగోలు చేశాడని,2013 లో ఏవిధముగా అనుభవ ధృవీకరణ పత్రం ఇస్తారని సమాచారం అడిగితే అవినీతి ఆరోపణలు భయటపడుతాయని సమాచారం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని,అంతే కాకుండా కురబ వెంకట్రమణ కు అనుభవ ధృవీకరణ పత్రం ఎలా ఇచ్చారని, అలాగే అతనికి విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ ఏ విధముగా కనెక్షన్ ఇస్తారని, ఇతరుల పేరుతో గల కనెక్షన్ లో ఇతను విద్యుత్ చౌర్యం చేస్తుంటే విద్యుత్ అధికారులు ఎలా చూస్తూ ఊరుకుంటారని,వెంటనే సంబందిత శాఖ విజిలెన్స్ అధికారులు విజిలెన్స్ విచారణ చేసి నిజానిజాలు ప్రజల ముందు ఉరుఖచి, ఇటువంటి అధికారులను శాశ్వతంగా విధుల నుండి తొలగించాలని సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు ఉత్తరాదిగీత డిమాండ్ చేశారు.

## పుష్కరాలకు బయలుదేరిన...

# కొవ్వూరు డిపో బస్సు

**కొవ్వూరు మే 15 సూర్య న్యూస్ :** కొవ్వూరు డిపో నుండి మొట్టమొదటిసారిగా సరస్వతి ధామం పుష్కర యాత్రకు చెందిన స్పెషల్ బస్సును ది 14/5/2025 సాయంత్రం 4




గంటలకు బయలుదేరిన బస్సు బాసర , జ్ఞాన సరస్వతి దేవి మరియు దక్షిణ త్రివేణి సంగమం నదులైన గోదావరి ప్రేమ మరియు సరస్వతి నదులలో పుణ్య స్థానం ఆచరించి ధర్మపురి , శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కాళేశ్వరంలోని మహా కాళేశ్వరుడు వేంచేసియున్న సరస్వతి పుష్కర స్నానం కొండగట్టు , ఆంజనేయ స్వామి వారి వేములవాడ లో ఉన్న రాజరాజేశ్వర స్వామి, మరియు వరంగల్ లో ఉన్న శ్రీ భద్రకాళి మాత వారి రామప్ప దేవాలయంలో దర్శనం చేయించి అనంతరం ది 17/05 /2025 ఉదయం బస్సు కొవ్వూరు చేరునని డిపో మేనేజర్ వైవివి ఎన్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా కొవ్వూరు పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు , భక్తులు విశేషంగా ఆధరిస్తున్నందున్న మరియు సరస్వతి పుష్కరాలకు విశేష స్పందన కారణంగా మరల ది 19/05/2025 తారీకున సాయంత్రం నాలుగు గంటలకు ఏ సి బస్సు బయల్దేరునని ఈ బస్సు కోసం పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే కొవ్వూరు డిపోలో సంప్రదించాలని మరియు యాత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు.

# భారీ వర్షం...తడిచిన వరి ధాన్యం

**చెట్టుపై పిడుగుపాటు...విరిగిపడ్డ వృక్షాలు**

**రుద్రవరం మే 15 సూర్య న్యూస్** మండలంలోని పలు గ్రామాలలో బుధవారం రాత్రి ఉరుములు ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. ఈ వర్షం దాటికి వెలగలపల్లి గ్రామ





సమీపంలో రైతులు కోత కోసి ఆరబెట్టిన వరి ధాన్యము పూర్తిగా తడిచిపోయింది. దీంతో రైతులు తడిసిన ధాన్యాన్ని మరో చోటికి ఎండబెట్టడానికి తరలించారు. వరి ధాన్యము పూర్తిగా తడిచిపోవడంతో రైతు సుబ్బరాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో రోజుల శ్రమించి పండించిన పంట కూడా చేతికంద సమయంలో ఇలా అకాల వర్షాల కారణంగా పంట నష్టపోవాల్సి వచ్చిందని ప్రభుత్వము ధాన్యాన్ని కొనుగోలు చేసి ఉంటే ఇలా పంట నష్టపోయేవాన్ని కాదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే దాన్ని కొనుగోలు చేయాలని రైతు కోరారు. అలాగే రెడ్డిపల్లి గ్రామ సమీపంలో చెట్టుపై పిడుగు పడటంతో చెట్టు కొమ్మల దగ్గర దెబ్బతినింది. ఈ సమయంలో ఆ ప్రాంతంలో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అలాగే వర్షం దాటికి చిన్న కంబలూరు గ్రామ సమీపంలో రోడ్డుపై చెట్టు విరిగిపడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## ఏపీఆర్జేసీలో విజన్ హై స్కూల్

# విద్యార్థుల ప్రభంజనం

**యాడికి మే 15 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని విజన్ హైస్కూల్లో చదివిన విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ఎంట్రెన్స్







పరీక్షలో రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను కనబరిచారు.118 మార్కులతో యు.లోహిత రాష్ట్రస్థా యి లో 123 వ ర్యాంకును సాధించడం జరిగింది..అలాగే 101 మార్కులతో 1240 ర్యాంకు ను అన్నం దేదీప్యా,టీ.హాఫీజ్ 1163 ర్యాంకును, హెచ్ మాధవి 97 మార్కులతో 1661 ర్యాంకును, ఎం. కల్పన 97 మార్కులతో 1665 మార్కులు,బి తరణి 1793 ర్యాంకు డి విజయలక్ష్మి 2699 ర్యాంకును సాధించి రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను కనపరిచారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించడం జరిగింది.

## విద్యుత్ నియంత్రికకు...

# ప్రహారీ గోడను నిర్మించాలి

**హొళగుంద మే 15 సూర్య న్యూస్:** మండలంలోని మార్లమడికి గ్రామ బస్టాండు వద్ద ఉన్న విద్యుత్ నియంత్రిక (ట్రాన్స్ఫార్మర్)కు ప్రహారీ గోడను నిర్మించాలని గ్రామస్తులు కోరారు.



రోడ్డుకు పక్కనే ఉంటూ ప్రధాన రహదారి కావటం చేత రహదారి వెంబడి అధికంగా రాకపోకలు ఉంటాయని, దీంతో రోడ్డున వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది మరియు ప్రమాదం నెలకొన్నదని స్థానికులు అంటున్నారు. అంతేకాకుండా ఈ రహదారి వెంబడి అధికంగా రాకపోకలతో పాటు, హగరి వేదవతి నుండి నిత్యం ఇసుక ట్రాక్టర్లు, అటుగా గడ్డి ఎద్దుల బండ్లు, గడ్డి రవాణా చేసే ట్రాక్టర్లు తిరుగుతుంటాయని దీంతో ప్రహరీ గోడ లేకుండా ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు తగిలి ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే, ఆపై అందరూ బాధపడాల్సి ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ రహదారి వెంబడి కర్ణాటక రాష్ట్రం బళ్ళారి సిరుగుప్పకు సైతం అనేక మంది ప్రయాణికులతో పాటు వాహనాలు బస్సులు తిరుగుతుంటాయని ఎదురెదురుగా బస్సులు వచ్చినప్పుడు, ఏదో ఒక వాహనం పక్కకు వెళితే ట్రాన్స్ఫార్మర్ను తాకే ప్రమాదం ఉందని ,ఇప్పటికైనా సదరు అధికారులు రోడ్డు పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు ప్రహరీ గోడను నిర్మించి భద్రతా హెచ్చరికను చూపాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరారు.

## పాత కార్మిక చట్టాల రక్షణకై...

# మే 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

**ఆదోని మే 15 సూర్య న్యూస్:** ఈ నెల 20న జరిగే సార్వత్రిక సమ్మె పోస్టర్లను రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు పి. ప్రసాద్, పొలారీ ఆధ్వర్యంలో విడుదల ఈ సందర్భంగా కార్మికులకు, రైతులకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, నూతన అగ్రి మార్కెటింగ్ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ బందును జయప్రదం చేయాలని ఐ.ఎఫ్.టీ.యు, ఏ.ఐ. కె.ఎమ్.ఎస్ సమ్మె పోస్టర్లను రాష్ట్ర అధ్యక్షు, కార్యదర్సులు పి.ప్రసాద్, పొలారీ విడుదల చేస్తూ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పి. ప్రసాద్ మాట్లాడుతూ జాతీయంగా,అంతర్జాతీయంగా మితవాద శక్తులు ఆధిపత్యం వహించి ప్రజాస్వామ్య శక్తులపై దాడులు చేస్తున్నాయని విమర్శించారు. రాజ్యాంగంపై నమ్మకం లేని బిజెపి పాలకులు రాజ్యాంగం ప్రసాదించిన కార్మిక చట్టాలపై దాడులకు పునుకున్నారని అందులో భాగంగానే 29 కార్మికుల చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లు తెస్తున్నారని విమర్శించారు.




ఇవి లేబర్ కోడ్లు కావని, కార్పొరేట్ల కోడ్లని ఎద్దేవా చేశారు. కార్పొరేట్లకు కార్మికులను, రైతులను కట్టు బానిసలుగా చేయడానికి లేబర్ కోడ్లు, అగ్రి చట్టం తెస్తున్నారని కావున వాటిని తిప్పి కొట్టాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. దేశ ప్రయోజనాలను విస్మరించిన భారత పాలకులు అమెరికా ట్రంప్ కు తాబేదారులుగా వ్యవహరిస్తూ ఆడమన్నట్టు ఆడుతున్నారని విమర్శించారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రేపటి సమ్మెకు కార్మిక వర్గాన్ని సమాయత్తం చేయడానికి, కేంద్రానికి వత్తాసు పలుకుతూ, అమరావతి జపంతో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రాంతాల పక్షపాత వైఖరిని వ్యతిరేకిస్తూ, రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధిని చేపట్టాలని %×ఖీఖ% రాష్ట్ర అధ్యక్షు, కార్యదర్శులు డిమాండ్ చేస్తూ తీర్మానించిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా ఏ.ఐ.కె.ఎమ్.ఎస్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున,ఐ.ఎఫ్.టీ.యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు,కె ప్రసాద్,జి.వెంకప్ప పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి మాణి, పి. డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు అఖండ,నాయకులు కుమార్,నారాయణ, సౌరప్ప,నాయకులు పాల్గొన్నారు.

సూర్య



## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను
# పకడ్బందీగా చేయండి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు మే 15సూర్య న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంకాలం ఈ నెల 17 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో సీ క్యాంప్ రైతు బజార్, ప్రజా వేదిక కు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను ఎస్పీ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా సి క్యాంప్ లో ఉన్న రైతు బజారు లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.. ప్రతి షాప్ వద్ద బిన్ లను చేయాలని, నంబర్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అదే.విధంగా పైన గ్రీన్ షెడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. పనులు త్వరితగతిన చేయాలని, ఎప్పటికపుడు పనులు ఎంతవరకు పూర్తయ్యాయని అప్డేట్ ఇస్తూ ఉండాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు.. మార్కెట్ లోపల, బయట పరిసరాలు , టాయిలెట్ లు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు.. అనంతరం ధనలక్ష్మి నగర్ లో స్వచ్ఛ ఆంధ్ర పార్క్ కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న సందర్భంగా అక్కడ కోడ్ ఏర్పాట్లను పరిశీలించారు..పార్కు లో ప్లాంటేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని కలెక్టర్ అటవీశాఖ అధికారిని ఆదేశించారు.. పార్కు సుందరీకరణ వివరాలను తెలియజేసే విధంగా ఫ్లెక్సీను రూపొందించాలన్నారు. అనంతరం కేంద్రీయ విద్యాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ప్రజావేదిక ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.. బందోబస్తు, పార్కింగ్, వేదిక తదితర ఏర్పాట్లపై ఎస్పీ, సి ఎం కార్యాలయ అధికారులతో కలిసి చర్చించారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆంధ్రప్రదేశ్ రైతు బజార్ సీఈవో మాధవి లత, మార్కెటింగ్ కమిషనర్ అండ్ డైరెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ కుమార్,కర్నూలు ఆర్డీవో సందీప్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి,జిల్లా అధికారులు, నాయకులు తిక్కారెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎస్పీ తో కలిసి కలెక్టర్ ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ ను పరిశీలించారు. ఎయిర్పోర్ట్ లో తగిన భద్రత చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ను ఆదేశించారు.







## తవాస్మి సంస్థ ద్వారా విద్యార్థులకు...
# పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాస్

**పులివెందుల టౌన్ మే 15సూర్య న్యూస్ :** పులివెందుల పట్టణం లోని శ్రీ సరస్వతీ విద్యా మందిరం ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు తవాస్మి సంస్థ సభ్యులు శ్రీమాన్ శ్రీరామ చక్రధర్, శ్రీమతి శారదా దీప్తి, శ్రీమతి జాహ్నవి వీరందరూ కలిసి పిల్లలకు రామాయణం ఆధారంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాస్ నిర్వహించారు. శ్రీమాన్ శ్రీరామ చక్రధర్ మాట్లాడుతూ జీవనవేదం రామాయణం అంటూ రామాయణంలోని ఒక ఘట్టం ఒక పాత్ర మనకు ఎలాంటి సందేశాన్ని ఇస్తుందో సవివరంగా వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి రాముని యొక్క విశిష్టతను విద్యార్థులు మంచి నడవడిక ద్వారా ఎటువంటి ఫలితాలను పొందగలరో తెలియజేశారు. హనుమంతుడు లంకను దాటడానికి ఎన్ని కష్టాలను అధిరోహించాడో మన జీవితంలో కూడా ఉన్న కష్టాలను అధిరోహించడం ద్వారా మనిషి కూడా గెలుపును సాధించగలరని తెలిపారు. విద్యార్థులకు ఇలా ఎన్నో ఉదాహరణలతో ప్రొజెక్టర్ ద్వారా సులభ పద్ధతిలో అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాల ఇన్చార్జ్ శ్రీమతి బి.సరిత మాట్లాడుతూ శ్రీమాన్ శ్రీరామ చక్రధర్ బిట్స్ పిలాని యూనివర్సిటీలో చదువుకొని సాఫ్ట్వేర్ జాబ్ చేశాడని చేతినిండా పని చదువుకు తగ్గ కొలువు అయినా ఏదో అసంతృప్తి ఆ అన్వేషణలో ఆర్జనకన్నా ఆత్మసంతృప్తి ముఖ్యమనుకొని ఉపాధ్యాయ వృత్తి చేపట్టాడని అన్నారు. రామాయణం పై మక్కువతో పది సంవత్సరాల పైగా రీసెర్చ్ చేసి తవాస్మి అనే పుస్తకాన్ని సమాజానికి అందించారని. ఈ పుస్తకాన్ని నవంబర్ 2020లో అప్పటి ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా వెంకయ్య నాయుడు ఆవిష్కరించారని తెలిపారు. ఆ తర్వాత మనస్వి, తపస్వి, వైదేహి అనే పుస్తకాలను కూడా మనకు అందించారని ప్రపంచంలో నలుమూలల ఈ పుస్తకాలు 50,000 పైగా పాఠకులకు చేరి వారి ఆదరాభిమానలను పొందాయని అన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఇఓ యు.మీనాక్షి, శ్రీ సరస్వతీ విద్యా మందిర కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.



## వడదెబ్బ నివారణకు మందులు పంపిణీ

**నందిగామ మే 15సూర్య న్యూస్ :** సత్య దివాంగుల సేవా సామెతి మరియు డాక్టర్ భాను ప్రసాద్ గారి ఆధ్వర్యంలో నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో వడదెబ్బ నివారణ కు హెూమియో మందులు 500 మంది ప్రజలకు పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సామెతి రామిరెడ్డి కోటిసూర్యం.. గ్రామ సర్పంచ్ పంగులూరి నరసింహయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, చిరుమామిళ్ల సుజాత, పంగులూరు వెంకట్రావు చౌదరి, గంటా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నవోదయం 2.0 ద్వారా నాటు సారా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

### నాటుసారా నివారణకు 14405 టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు...జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్

**నంద్యాల మే15 సూర్య న్యూస్** నవోదయం 2.0 ద్వారా జిల్లాలో నాటు సారా నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నవోదయం 2.0 కార్యక్రమ పటిష్ట అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిఈఓ జనార్ధన్ రెడ్డి, డిఎఫ్ఓ నాగమునేశ్వరి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో నాటు సారా నిర్మూలన కోసం నవోదయం 2.0 అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో నాటు సారా నిర్మూలన కోసం ముఖ్యంగా గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి ప్రజా ప్రతినిధుల ద్వారా నాటు సారా దుష్ప్రభావాలను వివరిస్తూ, కళాజాతాల కార్యక్రమాల ద్వారా కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 19 గ్రామాలు ఏ కేటగిరీ, 19 గ్రామాలు బి కేటగిరీ, 91 గ్రామాలు సి కేటగిరీలుగా గుర్తించడం జరిగిందన్నారు. వీరిని నిల్వరించడానికి విఎఓ, విఆర్ఓ, సచివాలయ సిబ్బందితో కమిటీలు ఏర్పాటు చేశామని, సంబంధిత వ్యక్తుల సహకారంతో తనిఖీలు నిర్వహించి నాటు సారా నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. సి కేటగిరీలో ఉన్న 91 గ్రామాల్లో 27 గ్రామాలను, బి కేటగిరీలో ఉన్న 19 గ్రామాల్లో 6 గ్రామాలను, ఏ కేటగిరీలో ఉన్న 19 గ్రామాల్లో 2 గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వ్యక్తులపై బిఎన్ఎస్ఎస్ యాక్ట్ ద్వారా బైండ్ ఓవర్






కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 3,474 లీటర్ల నాటు సారా సీజ్ చేయడంతో పాటు, 45,963 లీటర్ల ఫెర్మెంటెడ్ (పుల్లటి) బెల్లం, 1250 కేజీల బెల్లాన్ని కూడా సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎక్సైజ్ శాఖ వారి తరఫున ఇప్పటి వరకు 198 కేసులు, పోలీసు సహకారంతో 47 కేసులను కూడా నమోదు చేసి చర్యలు తీసుకోవడంతో పాటు దాడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. సారా వ్యసనాల నుండి మాన్పించేందుకు డిఆర్డిఎ, డ్వామా, మెప్మా సిబ్బంది అందరూ ఇంటింటి సర్వే ప్రక్రియను చేపట్టడంతో పాటు వారికి జీవన ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విక్రయ దారుల దగ్గర ఉండాల్సిన బెల్లం నిల్వల కంటే అధికంగా ఉంటే అందుకు తగ్గ లైసెన్సులు ఉన్నాయా లేదా అని పరిశీలించుకోవాలని ఫుడ్ సేఫ్టీ, మార్కెటింగ్ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. అటవీ ప్రాంతాలలో కూడా నాటు సారా తయారీ నియంత్రణకు ఫారెస్ట్, ఎక్సైజ్ సిబ్బంది సహకారంతో కూడా తనిఖీలు చేయాలన్నారు. నాటుసారా నివారణకు 14405 టోల్ ఫ్రీ నెంబరు కూడా ఏర్పాటు చేసినట్లు డిఆర్ఓ తెలిపారు.ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ మాట్లాడుతూ సారా వంటి నష్టదాయక పదార్థాలపై నిర్దాక్షిణ్యంగా పోరాటం జరగాలని, దీని నిర్మూలనకు ప్రభుత్వ నిష్టతో ప్రారంభించిన "నవోదయ 2.0" కార్యక్రమాన్ని గ్రామా స్థాయికి విస్తరించాలని సూచించారు. మత్తుకు బానిసలైన బాధితుల పునరావాసానికి అవసరమైన మానసిక, వైద్య, మరియు సామాజిక సహాయాలను సమకూర్చేందుకు వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, మద్యం నియంత్రణ శాఖ, గ్రామ సచివాలయాలు మరియు స్థానిక స్వయంసేవక సంఘాల సమన్వయం కీలకమని పేర్కొన్నారు. ప్రతి మండలంలో ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించాలన్నారు. స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులకు సారా దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడంతో పాటు గ్రామ/వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా బాధితుల గుర్తింపు మరియు కౌన్సిలింగ్ చేపట్టాలన్నారు. ఎక్సైజ్ శాఖతో సమన్వయం చేసుకొని అక్రమ మద్యం తయారీ, అమ్మకాలను అరికట్టాలన్నారు.

## గ్రామ అభివృద్ధికి అందరి...
# సహకారం అవసరం

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**కొడవలూరు మే 15 సూర్య న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల టీడీపీలో చేరిన పాతవంగళ్లు పంచాయతీ నాయకుడు బెజవాడ యుగంధర్ సింగ్ తదితరులను ఆమె గురువారం నెల్లూరులోని తన నివాసానికి ఆహ్వానించారు. పార్టీ కార్యాచరణపై చర్చించిన ఆమె, రానున్న పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ బలోపేతానికి శ్రమించాలని, సమస్యలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో గ్రూపులు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కొడవలూరు మండల ఇంచార్జ్ శ్రీహరిరెడ్డి నేతృత్వంలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో కొండూరు శంకర్ రెడ్డి, వల్లెపు వెంకటేశ్వర్లు, మధు రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పవన్, మల్లి బాబు, మన్యం నిరంజన్ బాబు, గుంజి వెంకయ్య, గుంజి అంకయ్య, కలిచేటి గోపి తదితరులు పాల్గొన్నారు.





## యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ లైన్ల మరమ్మతులు

**గన్నవరం మే 15సూర్య న్యూస్:** ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపట్టారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ నుండి రైతుల వ్యవసాయ భూముల మీదుగా పెనమలూరు వెళ్లే డొంక రోడ్లో విద్యుత్ స్తంభాలు పక్కకి ఒరిగిపోయి కూలిపోయే స్థితికి చేరగా విద్యుత్ తీగలు కిందకి వేలాడుతూ ప్రమాద భరితంగా మారాయి. దీంతో ఈ డొంక రోడ్ల ప్రయాణించే రైతులు ప్రాణాల అరచేతిలో పెట్టుకొని ప్రాణ భయంతో రాకపోకలు సాగిస్తున్నారు. దీర్ఘకాలంగా వేధిస్తున్న ఈ విద్యుత్ తీగల సమస్య ను రైతులు ఎమ్మెల్యే యార్లగడ్డ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన ఈ విద్యుత్ లైన్లను మరమ్మత్తులు చేసి వారం రోజుల్లో సమస్య పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. యార్లగడ్డ ఆదేశాల మేరకు గురువారం ఉదయం రంగంలో దిగిన విద్యుత్ శాఖ అధికారులు తమ సిబ్బందితో కలిసి ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలను నిలబెట్టి విద్యుత్ తీగలను సరి చేస్తున్నారు. తమ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు రైతులు, ప్రజలు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.





## కాశిరెడ్డి నాయన దగ్గర అన్న వితరణకు...
# బియ్యం అందించిన మాతృమూర్తులు

**ప్రకాశం/ గిద్దలూరు మే 15సూర్య న్యూస్:** పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు ప్రతి బుధవారం పేదల కోసం దర్శనార్థం వచ్చే భక్తుల కోసం శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన అన్న వితరణ సేవాశ్రమం కమిటీ వారు ప్రతి బుధవారం భోజనం ఏర్పాటు చేస్తారు. అన్న వితరణ సమాచారాన్ని తెలుసుకున్న పొదలకుంటపల్లె గ్రామస్తులు చేరెడ్డి సుబ్బమ్మ, చేరెడ్డి నారాయణమ్మ సేవా మాతృమూర్తులు కాశిరెడ్డి నాయన భక్తులు నిరుపేదల కోసం కాశినాయన దర్శనార్థం వచ్చే భక్తుల కోసం 2 టిక్కీలు 100 కేజీల బియ్యం అందించారు. బియ్యం అందించిన మాతృమూర్తులకు శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డినాయన అన్న వితరణ కమిటీ వారు బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు, కమిటీ వారు పిడతల రమేష్ రెడ్డి, రెడ్డి మల్లారెడ్డి, పాలుగుల్ల కాశిరెడ్డి, రాజ శేఖర్ రెడ్డి,లింగారెడ్డి, బాల్ రెడ్డి,హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వారు అందించిన బియ్యం ప్రేమతో వండి వడ్డించడం జరుగుతుందని బి యస్ నారాయణ రెడ్డి తెలిపారు ఇదేవిధంగా దాతలు వేరువేరు రూపాలలో వేరువేరు వస్తువుల రూపంలో ముందుకొచ్చి అన్న వితరణ కార్యక్రమాన్ని నిరంతరాయంగా అందరి ఆకలి తీరుస్తూ కొనసాగే విధంగా సహకరించాలని అన్న వితరణ కమిటీ వారు కోరారు.



## గంగభవన్ నగర్ ప్రజలకు...
# విద్యుత్ సదుపాయం


### కరెంట్ స్తంభాల ఏర్పాటుకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం
### బిజెపి నాయకులుకంబాల శ్రీనివాసురావు

**తూర్పుగోదావరి /గోకవరం మే14సూర్య న్యూస్ :** రంపయర్రం పాలెం గ్రామం గంగభవన్ నగర్ ప్రజలకు విద్యుత్ సదుపాయం కోసం కరెంట్ స్తంభాల ఏర్పాటు చేయడానికి, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలను బుధవారం రాత్రి స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద అందజేశారు. గతంలో యర్రంపాలెం బీజేపీ యువ నాయకుడు ఉంగరాల మణిరత్నం ఆధ్వర్యంలో గంగ భవన్ నగర్ కి చెందిన మహిళలు, పెద్దలు తమ వీధికి రోడ్డు సదుపాయం లేదని, సహాయం చేస్తే గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేసుకుంటామని, కంబాల శ్రీనివాసరావుని కోరారు, స్పందించిన ఆయన 40,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. దీంతో వారు రోడ్డును నిర్మించుకున్నారు. అలాగే తమ వీధికి కరెంట్ సప్లై లేదని, చీకట్లో ఉంటున్నామని, విద్యుత్ శాఖ అధికారులు పర్మిషన్ ఇప్పించి, కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలనీ, ఆ వీధి ప్రజలు కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి కోరారు, కరెంట్ స్తంభాలు ఏర్పాటుకు గాను లక్ష రూపాయలు నగదును గంగ భవన్ వీధి ప్రజలకు అందజేశారు.



# గ్రంధాలయ విజ్ఞానం పుస్తక ఆవిష్కరణ

**నెల్లూరు మే 15సూర్య న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ గ్రంధాలయ పునర్వికాస వేదిక, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో గ్రంధాలయ విజ్ఞానం వ్యాస సంకలనం ఆవిష్కరణ నిర్వహించారు.జిల్లా సంయుక్త కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ పుస్తకం ఆవిష్క రించి తొలిప్రతి కేంద్ర గ్రంధాలయం కార్యదర్శి కె కుమారరాజ కు అంద చేశారు..పుస్తకం గురించి వివరిస్తూ గ్రంధాలయ పునర్వికాస ఉద్యమ వేదిక నెల్లూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ టేకుమళ్ళ వెంకటప్పయ్య ఈ పుస్తకంలో గ్రంధాలయ చరిత్ర,అలనాటి గ్రంధాలయ ఉద్యమాలు,ఉద్యమాల్లో పాల్గొన్న ప్రముఖుల పరిచయాలు, గ్రంథాలయ చట్టం, ప్రజాగ్రంథాలయాల ఆవశ్యకత, పుస్తక పఠనం ప్రాధాన్యత తదితర అంశాలపై విలువైన వ్యాసాలు ఉన్నాయి అన్నారు.పునర్వికాస వేదిక గౌరవ సలహాదారు ప్రసిద్ధ అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ గ్రంథాలయాలు జ్ఞాన సౌధాలు,జాతి అభివృద్ధికి సోపానాలు, వాటిని పరిరక్షించు కోవలసిన భాధ్యత మన అందరిది అని తెలిపారు. అరసం నెల్లూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమకాలంలో గ్రంథాలయ ఉద్యమ పాత్ర చరిత్రాత్మకం అంటూ మరో వుద్యమం ఇప్పుడు కావాలని ఆశించారు.పునర్వికాస వేదిక జిల్లా సభ్యులు ఐనకోట రవికుమార్, యర్రబత్తిన మునీంద్ర పాల్గొన్నారు.




EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# హోంగార్డ్ కు ఆత్మీయ వీడ్కోలు..!

**కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలి**

**పల్నాడు జిల్లా అదనపు ఎస్పి జే. వి. సంతోష్**

**పల్నాడు బ్యూరో మే 15 సూర్య న్యూస్ :** పోలీస్ శాఖలు చేరి గత 32 సంవత్సరాలు కాలం పాటు విశేష సేవలు అందించి, ప్రస్తుతం నర్సరావుపేట రెండో పట్టణ పోలీస్



స్టేషన్లో హోం గార్డ్ గా విధులు నిర్వహిస్తూ, ఉద్యోగ విరమణ పొందిన వి. వై. స్వామి కు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీ సంతోష్ శాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించి, ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల అత్యంత దగ్గరగా ఉండి, వారి సాధకబాధల్లో మమేకమై సేవలందించే అవకాశం ఒక పోలీస్ శాఖ లోనే అధికంగా ఉంటుందన్నారు. పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ 30 సంవత్సరాల కాలంతోపాటు పోలీస్ శాఖలు సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి, తమ సేవలు అందించినందుకు హోం గార్డ్ ను అభినందించారు. ఉద్యోగ ఉన్నప్పుడు చేసిన సేవలు ఉద్యోగ అనంతరం కూడా వ్యక్తి గుర్తింపు ఉండేలాగా మంచి పేరు, ప్రఖ్యాతలు తెస్తాయన్నారు. ఉద్యోగ నిర్వహణలో ఎంతో నిబద్ధత అంకితభావంతో పోలీస్ శాఖ అందించిన సేవలను పోలీస్ శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని గుర్తు చేశారు. అనంతరం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఐదు లక్షల రూపాయల (5,00,000 /-) చెక్కును అందజేసి, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని కోరారు. భవిష్యత్తులో వారికి ఏ సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ జే. వి. సంతోష్ హోంగార్డ్ ఆర్.ఐ ఎస్. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడును మర్యాద పూర్వకంగా కలిసిన**

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల మే 15సూర్య న్యూస్:** రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడును నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి



మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం సాయంత్రం నంద్యాల ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఉన్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడును ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ నా మిత్రుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘ మంత్రి వర్గ సహచరుడు ప్రస్తుత రాష్ట్ర న్యాయ, ముస్లిం మైనారటి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ 75 వ పుట్టినరోజు ను పురస్కరించుకొని నంద్యాలకు వచ్చానన్నారు. ఇంత దూరం మీరూ వచ్చారంటే మీ ఇద్దరి అనుబంధం, స్నేహం తెలియజేస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.


**ప్రభుత్వ ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన**

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**ప్రభుత్వ ఆసుపత్రికి నిధుల కొరత రాకుండా చూస్తా**

**నంద్యాల మెడికల్ కళాశాల ఆవరణలో సూపర్ స్పెషాలిటీ విభాగం ఏర్పాటు చర్యలు.**

**నంద్యాల మే 15సూర్య న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రి అభివృద్ధికి నిధుల కొరత



లేకుండా చూస్తామని, 600 పడకలకు ఏర్పాటు చేస్తామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం సాయంత్రం నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రతి పేసెంట్ ను కర్నూలు జిజి హెచ్ కు రెఫర్ చేయవద్దని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరీ కి ఎంపీ సూచించారు. గుండె సంబంధిత వ్యాధులు, కాన్సర్ , తదితర రోగులకు ఇక్కడే మంచి వైద్యం అందాలని చెప్పారు. ప్రతి పరీక్షలు ఆసుపత్రిలోనే చేయాలని, బయటకు వ్రాయవద్దన్నారు. ఆసుపత్రి ఆవరణలో పారిశుధ్య మెరుగుదలకు, ఆసుపత్రి కి వచ్చిన మహిళలు కు విశ్రాంతి తీసుకునేందుకు నూతన గది నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుందాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. ఎంపీ వెంట ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏ డి మస్తాన్, డాక్టర్ సలీమున్నిసా, సెంట్రల్ సివిల్ సప్లయ్ మెంబర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి,, జోనల్ రైల్వే వినియోగదారుల కన్సటెంట్ కమిటీ మెంబెర్ వెంకటరంగయ్య, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మరణించిన హోంగార్డ్ కుటుంబానికి**

# 5 లక్షల చెక్కు అందజేత

**ప్రజారక్షణకై పాటుపడే పోలీస్ సిబ్బందికి అండగా ఉంటాం - జిల్లా అదనపు ఎస్పి జే. వి. సంతోష్**

**పల్నాడు బ్యూరో మే 15 సూర్య న్యూస్ :** నిరంతరం ప్రజా రక్షణకై పాటుపడే పోలీస్ సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పలనాడు జిల్లా అదనపు ఎస్పీ జే. వి.



సంతోష్ అన్నారు. నరస రావుపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ఎం. అజయ్ కుమార్ (హెచ్ జి - 1231) హోంగార్డుగా విధులు నిర్వహిస్తుండగా జనవరి నెలలో హార్ట్ ఎటాక్ వల్ల మరణించారని తెలిపారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయిన కుటుం బాన్ని ఆదుకొనుటకై అజయ్ కుమార్ భార్య అయిన జ్యోతి కి ఐదు లక్షల (5,00,000 /-) చెక్కును అడిషనల్ ఎస్పీ చేతుల మీదుగా అందించడం జరిగింది. హోంగార్డ్ సిబ్బంది యొక్క సమస్యలు కనీస అవసరాలను ఎల్లప్పుడూ జిల్లా ఎస్పీ కే. శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లి వాటి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న హోంగార్డు ఆర్ఐ ఎస్. కృష్ణ ను అదనపు ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జై. వి. సంతోష్ ఆర్ఐ ఎస్. కృష్ణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ప్రోత్సాహక వ్యవసాయ యంత్రాలు, పరికరాలు పంపిణీ

**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వ్యవసాయ యాంత్రికరణ పథకం**

**వ్యవసాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే రైతన్నలకుపరికరాలు పంపిణీ చేసిన శాసనసభ్యులు బత్తుల బలరాం**







**తూర్పుగోదావరి/ కోరుకొండ మే15సూర్య న్యూస్:** రైతన్నకు అండగా ఉంటూ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, వ్యవసాయంలో సరికొత్త విధానా లను ప్రోత్సహిస్తూ కూటమి ప్రభుత్వం సరికొత్త విధానాలతో ముందుకు వెళుతూ "వ్యవసాయ యాంత్రికరణ పథకం"లో భాగంగా నేడు కోరుకొండ ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలో (వ్యవసాయ శాఖ వారి కార్యాలయం) వద్ద రాజానగరం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ నీరుకొండ వీరన్న చౌదరి సంయుక్తంగా మరియు ఎన్డీఏ సీనియర్ నేతల ఆధ్వర్యంలో రైతన్నలకు వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, పనిముట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ ఈ రోజు సర్ ఆర్థర్ కాటన్ జన్మదినం, ఇక్కడ ఆంధ్రప్రదేశ్ ధాన్యాగారం అని చెప్పడానికి ముఖ్యమైన వ్యక్తి ఆ రోజు సర్ ఆర్థర్ కాటన్ ఆశీస్సులు బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో కూడా మనకి బ్యారేజ్ కట్టించి గోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేసిన ఆదర్శవంతుడు కాటన్ జన్మదినం పురస్కరించుకుని నేడు రైతులకు వ్యవసాయ పరికరాలను అందించడం సంతోషకరమైన విషయం. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు పెద్ద పీట వేస్తాం అని ఆ రోజున గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ మాట ఇవ్వడం జరిగింది.. స్థానిక రాజానగరం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో నేను మరియు బొడ్డు వెంకటరమణ చౌదరి రైతులకు పూర్తి స్థాయిలో పెద్ద పీట వేసి అన్ని రకాలుగా సపోర్ట్ గా ఉంటామని, అన్ని రకాలుగా ఆదుకుంటామని ఆ రోజు చెప్పడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం ఈ సంవత్సరం రైతన్నలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు పంటలకు సాగునీరు అందించామని తెలియజేస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ఒక పంటకి సాగునీరు అందించడానికి నరకం చూపించిన రోజులు ఉన్నాయ్..కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు చివరి ఎకరా వరకు సాగునీరు అందించామని సగర్వంగా చెప్పగలుగుతున్నాము ధాన్యం కొనుగోలు కోసం గతంలో గోని సంచులు కూడా ఇవ్వని రోజులు ఉన్నాయి.మ అప్పట్లో రైతుల తరపున ధర్నాలు చేస్తే పోలీస్ కేసులు పెట్టించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత కూడా డబ్బులు ఎప్పుడు వస్తాయో కూడా రైతులకు తెలిసేది కాదు.. ఖరీఫ్ పంట ధాన్యం అమ్మితే రబీ పంట వచ్చినా కూడా డబ్బులు వచ్చిన దాఖలాలు గత ఐదేళ్లలో లేవు.. కూటమి ప్రభుత్వంలో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత 24 గంటల్లో ధాన్యం డబ్బు జమ చేస్తున్నామని తెలియజేస్తున్నా ను.. ఎక్కడా కూడా ఇబ్బందులు రాకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.. రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో గానీ, నీళ్లు ఇచ్చే విషయంలో గానీ ఎక్కడా ఇబ్బంది రాకుండా చూసింది మన కూటమి ప్రభుత్వంమని తెలియజేస్తున్నాము.. గత ఐదు సంవత్సరాలలో వ్యవసాయ పరికరాలు, వ్యవసాయ సబ్సిడీలు, డ్రిప్ సిస్టం లు రైతులకు అందించలేదు.. మనం అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ఆధునిక యంత్రాలను రైతులకు అందిస్తున్నామంటే ఇది మంచి ప్రభుత్వమని మన ప్రభుత్వమని తెలియజేస్తున్నాను..అలాగే రైతులకు విద్యుత్ సంబంధిత సమస్యలు ఎటువంటివి రాకుండా చూశామని తెలియజేస్తున్నాము.. రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది రాకుండా కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన పనిచేస్తూ రైతుల అభివృద్ధి కోసం, రైతుల చిరునవ్వు కోసం, రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండడం కోసం పనిచేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను..ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతీనెలా ఒకటో తేదీన సూర్యుడు ఉదయించకముందే పెన్షన్లు అందజేస్తున్నాము.. అలాగే మహిళలకు దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నాము..ఇసుకను ఉచితంగా అందిస్తున్నాము.. తల్లికి వందనం పథకం వచ్చే జూన్ 12 న గానీ, స్కూల్స్ తిరిగి ప్రారంభించే సమయానికి గానీ ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము అన్నదాత సుఖీభవ పథకంలో రైతులకు 20 వేలు అందిస్తామని మాట ఇచ్చామో అది కూడా అందిస్తామని తెలియజేస్తున్నాము..త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ను కూడా ప్రారంభిస్తున్నాం. కోరుకొండ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధికి పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాము.. రాబోయో వారం పది రోజుల్లో నియోజకవర్గంలో కనీసం 30 రోడ్లు ప్రారంభిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ఆపరేషన్ సింధూర్ విజయవంతం గా పూర్తయినందుకు**

# కూటమి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**తూర్పుగోదావరి /గోకవరం మే15సూర్య న్యూస్:** గోకవరం గ్రామంలో మే 16వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు గోకవరం గ్రామ పంచాయతీ కార్యాలయం





నుండి దేవి చౌక్ వరకు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి పార్టీల ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయ వంతం గా పూర్తయినందుకు అమరవీరులకు ఘన నివాళి అర్పిస్తూ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. విశిష్ట అతిథులుగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ , జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ , జగ్గంపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ హాజరవుతారు. కావునతెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు, మాజీ సైనికులు తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా ఎన్డీఏ కూటం నాయకులు కార్యకర్తలు తెలియజేశారు.

# టిడిపి మండల అధ్యక్షుడిగా... నాపా వెంకటేశ్వర్లు నాయుడు


**కొడవలూరు మే 15 సూర్య న్యూస్** కొడవలూరు టిడిపి మండలాధ్యక్షుడుగా నాప వెంకటేశ్వర్లు నాయుడు ను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి నాకు బాధ్యతలు అప్పజెప్పినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు సహకరించాలని ఆయన కోరారు.

**అక్రమ ఇసుక క్వారీలను సందర్శించిన**

# గొండ్వానా సంక్షేమ పరిషత్ బృందం

**ఇబ్బడి ముబ్బడిగా ఇరిగేషన్, మైనింగ్ శాఖల అనుమతులు**

**చర్ల మే 15 సూర్య న్యూస్:** కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలోగల రేగుంట, రామాంజపురం రెవెన్యూ గ్రామాల సరిహద్దుల్ని గురువారం నాడు గొండ్వానా సంక్షేమ పరిషత్ బృందం పరిశీలించింది. చర్ల మండలం సుబ్బంపేట గ్రామ పంచాయతీ పరిధిలోగల గొల్లగూడెం, బీఎస్ రామయ్య నగర్ గ్రామానికి ఎలాంటి ఇసుక రీచ్ అనుమతులు, రెవెన్యూ హద్దులు లేనప్పటికీ రేజింగ్ కాంట్రాక్టర్లు ఇష్టాను సారంగా రామాంజపురం రేగుంట రెవెన్యూ గ్రామాల్లో గల ఇసుకను రాత్రికి రాత్రే సుమారు 50 వేల క్యూబిక్ మీటర్లు ఇసుకను డంపింగ్ చేసి లాట్లు పోశారు. అట్టి ఇసుకను రెవెన్యూ అధికారులు విచారణ చేసి సీజ్ చేయాలని, ఆదివాసులు డిమాండ్ చేస్తున్నారు. ఇరిగేషన్, మైనింగ్ శాఖ అధికారులు రెవెన్యూ రికార్డులు పరిశీలించకుండా ఇబ్బడి ముబ్బడిగా ఎలా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. ఏజెన్సీలో బలమైన పీసా చట్టాన్ని ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో పీసా గ్రామ సభ స్థానిక అధికారులు ఎందుకు నిర్వహించలేదని మండిపడ్డారు. ఏజెన్సీ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో తగు చర్యలు తీసుకోకపోతే ఆదివాసులు ఉద్యమిస్తారని హెచ్చరించారు. సహకార పరపతి చట్టంలో ఒక్క రెవెన్యూ గ్రామానికి ఒక్క సొసైటీ నిబంధన ఉన్నప్పటికీ చట్టాన్ని పక్కన పెట్టి రెవెన్యూ గ్రామాలు లేకపోయినా మాక్స్ సొసైటీ రిజిస్ట్రేషన్లు చేయిస్తూ గిరిజనేతర రేజింగ్ కాంట్రాక్టర్లు అమాయక ఆదివాసులకు ఆశ చూపిస్తూ ఇసుకను తోడేళ్లుగా తోలుకెళ్తున్నారని ఘాటుగా విమర్శించారు. సహకార సంఘం అధికారులు కూడా మున్ముందు మ్యాక్స్ సొసైటీలు చేయకుండా సహకార సంఘం చట్టానికి లోబడి రెవెన్యూ గ్రామాలకు మాత్రమే సొసైటీ చేయాలని సూచించారు. ఈ అక్రమ ఇసుక విషయమై స్థానిక తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భన కార్యక్రమంలో ఆదివాసీలు సరియం రవీంద్ర, సరియం సుధాకర్, బుగ్గా శ్రీరామ్మూర్తి, సరియం వెంకటేష్, సరియం ప్రకాష్, యలగాల చందర్రావు, ఇర్పా ప్రకాష్, పూనెం వరప్రసాద్, పాయం సత్యనారాయణ, ఇర్పా ప్రకాష్ దొర తదితరులు పాల్గొన్నారు.






# గోరంట్లలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

**కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి**

**గోరంట్ల మే 15 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గోరంట్లలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని మండల తహసీల్దార్ మారుతికి వినతిపత్రం అందజేశారు,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గోరంట్ల మండలం జనాభా , విస్తీర్ణం , గ్రామాల రీత్యా పెద్ద మండలం,జిల్లా విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వ సంస్థలు , జాతీయ రహదారులు , పరిశ్రమలకు కేంద్ర బిందువుగా అభివృద్ధి చెందిందన్నారు, ఈ ప్రాంతం వాణిజ్య పరంగా ప్రాధాన్యత సంచిరించుకోందన్నారు, గత 4 రోజులు క్రితం మండల కేంద్రంలో వ్యాపార సముదాయం అగ్నికి ఆహుతై సుమారు 50 లక్షల రూపాయల వరకు నష్టం జరుగుతున్న ఫైర్ వాహనం చిట్టచివరి వరకు రాలేదన్నారు, ప్రజలు , ప్రభుత్వ యంత్రాంగం అయ్యో అనడం తప్ప నివారించలేక పోయారన్నారు, గతంలో కూడా నాసన్ సంస్థలో అగ్ని ప్రమాదం వల్ల నష్టం జరిగిందన్నారు, మండలంలో ఇప్పటికే



అనేక అగ్ని ప్రమాదాలు జరిగన సంఘటనలు ఉన్నాయన్నారు, ప్రస్తుత పరిస్థితులు రీత్యా గోరంట్ల మండలంలో ప్రత్యేక ఫైర్ స్టేషన్ అవసరం ఉందన్నారు, వాటి ఏర్పాటుకు అవసరమైన చర్యలు ప్రతిపాదనలు , ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని రాత పూర్వకంగా తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు, స్పందించిన తహసిల్దార్ మారుతి మాట్లాడుతూ... ఫైర్ స్టేషన్ అవసరం ఉందన్నారు, ప్రత్యేక చర్య తీసుకుని ఉన్నతాధికారుల ద్వారా ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు నివేదిస్తామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న , జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత , భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు , మండల అధ్యక్ష , కార్యదర్శులు, కోశాధికారి ముద్దల వెంకటరమణప్ప , మహబూబ్‌బాషా, బాబాజాన్,మక్బూల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మురళి నాయక్ చిత్రపటానికి నివాళులర్పించి...
# తల్లికి పాదాభివందనం చేసిన సినీ నటుడు శివారెడ్డి

**పెనుకొండ :** సినిమాలోని కాకుండా నిత్యజీవితంలో వారి దేశభక్తిని సినీ నటుడు శివారెడ్డి చాటుకొన్నారు, గోరంట్ల మండలంలో గురువారం కళ్లితాండ గ్రామంలోని




అగ్నివీర్ వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించి వీర జవాన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు,శివారెడ్డి ఇలాంటి జవాన్ కన్నందుకు నీకు పాదాభివందనం చేస్తున్నానంటూ తల్లికి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా సినీ నటుడు మాట్లాడుతూ వీర జవాన్ మురళినాయక్ వీర మరణం పొందడం ఒకరకంగా సంతోషంగా ఉంటే ఒకరకంగా బాధగా ఉందన్నారు,ఇలాంటి కొడుకుని కన్నతల్లిని చూడాలని ఆవేదనతోని ఇక్కడకు రావడం జరిగిందన్నారు,ఒక్కగానొక్క కుమారుడు దేశం కోసం అమరుడు అయ్యాడని,ఇంత గొప్ప బిడ్డను కన్న నీకు భారత దేశం అంతా సెల్యూట్ చేస్తోందని,ప్రతి బిడ్డ నీకు అన్నా,తమ్ముడు,కొడుకులే అని ధైర్యమిచ్చారు, అనంతరం తన మిత్రుడైన సీనియర్ కళాకారుడు వాసు వీర జవాన్ చిత్రపటాన్ని సొంతంగా పెయింట్ వేయించి ఆ కుటుంబానికి బహుమతిగా అందజేశారు.

## ఈ నెలలో 17 తేదీన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం
# విజయవంతం చేయాలి

**స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నివేదికలను ఎప్పటికప్పుడు వెబ్ యాప్‌లో నమోదు చేయాలి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి :** ఈ నెలలో 17 తేదీన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక



కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ద్వారాఈ నెల 17 తేదీన నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర ఇతివృత్తం "బీట్ ది హీట్". బీట్ ది హీట్ మరియు ఆరోగ్యం మరియు పర్యావరణంపై దాని ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించారు ఆరోజున గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో స్వయం సహాయక సంఘాల మహిళలు, ఉపాధి హామీ శ్రామికులు, గ్రామపంచాయతీల పారిశుధ్య కార్మికులు తదితరులతో సమావేశం నిర్వహించి వారికి వేసవి వడగాలుల దృష్ట్యా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు వివరించాలన్నారు. వారు చేయవలసిన పనులు చేయకూడని పనులు ఏమిటో స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను కూడా సిద్ధం చేసి ఆ రోజున ప్రజలందరికీ పంపిణీ చేయాలన్నారు. పిల్లలు వయోవృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 పడకలను ప్రత్యేకించి వడగాలుల బాధితులకోసంకేటాయించాలన్నారు. . అన్ని గ్రామాలు, పట్టణాల్లోనూ ముఖ్యమైన ప్రదేశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అందరు ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు మరియు వాటాదారులు స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారుగత నెలలో 4 లక్షల మంది సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ నెలలో 5 లక్షల మంది ఈ కార్యక్రమంలో పాల్గొనాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ బత్తలపల్లి 15, అమరాపురం 9 పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను పూర్తి చేయాలని SE RWSని ఆదేశించారు.ఈ వారం ఆరెంజ్ అలర్ట్ జారీ చేయబడింది. మధ్యాహ్నం 12 నుండి 2 గంటల మధ్య వర్షపాతం. అన్ని వర్షపాత సమస్యలకు డివిజనల్ స్థాయి కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయండి. ఇది 24 గంటలు పనిచేసే సిబ్బందిని ఏర్పాటు చేయండి. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ విజయ సారథి, డిపిఓ సమత, గ్రామ సచివాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న నగరంలో తిరంగా ర్యాలీ..
# హాజరుకానున్న మంత్రి నారా లోకేష్

**ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో తిరంగా ర్యాలీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు**

**అనంతపురం :-** ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 17వ తేదీన నగరంలో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు




అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. 17వ తేదీ ఉదయం 7.30 గంటలకు ఈ ర్యాలీ ప్రారంభమవుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారు పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ నుండి టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు జరగనుందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వ పటిమ, సాయుధ దళాల పరాక్రమాన్ని ప్రజలకు వివరించేలా ఇది కొనసాగనుందన్నారు. మన దేశ సమైక్యతను అలాగే ఆర్మీకి మన మద్దతు తెలిపే విధంగా ఈ ర్యాలీలో కూటమి పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, మాజీ సైనికులతో పాటు అన్ని వర్గాల వారు హాజరుకావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

# నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**యువ వికాస్ యోజన పథకంలో ఎస్సీ బీసీలకు తీవ్ర అన్యాయం ...కొండా కౌశిక్ బీఎస్పీ చర్ల మండల అధ్యక్షుడు**

**చర్ల మే 15 సూర్య న్యూస్:** రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేస్తుందని ఆ పథకం అమలు చేస్తూ ఉన్న సందర్భంలో ఏజెన్సీ ప్రాంతం భద్రాచలం నియోజకవర్గం లో భద్రాచలం దుమ్ముగూడెం చర్ల వెంకటాపురం వాజేడు మండలంలో ఎస్సీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని బీఎస్పీ చర్ల మండల అధ్యకుడు కొండా కౌశిక్ ఆరోపించారు నిరుద్యోగ యువతకు ఆసరాగా ఉండడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది అయితే ఈ పథకం దరఖాస్తు చేసుకునేటప్పుడు సుమారు 250 యూనిట్లు కు పెట్టుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని అందులో లక్ష నుండి నాలుగు లక్షల వరకు ఆ యూనిట్ల లోను లు ఉన్నాయని అన్నారు ఆ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత రెండు నుంచి నాలుగు లక్షల వరకు ఉన్న లోన్లకు దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు అయితే ఆ పథకం ద్వారా లోన్లు మంజూరు చేయాల్సిన సమయం ఇప్పుడు వచ్చేసరికి ప్రభుత్వం అప్పుడు చెప్పిన 250 యూనిట్లును కుదించి ఇప్పుడు కేవలం 50 యూనిట్లకు మాత్రమే అనుమతి ఇచ్చింది అది కూడా 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు మాత్రమే ఉన్న యూనిట్లను అనుమతిని ఇచ్చింది ప్రభుత్వం ఏదైతే తీసివేసిన యూనిట్లు ఉన్నాయో ఆ యూనిట్లకు అధిక సంఖ్యలో దరఖాస్తులు నిరుద్యోగ యువత చేసుకున్నారు ప్రస్తుతం ఆ యూనిట్లను ప్రభుత్వం తీసేసే సరికి ఈ నిరుద్యోగ యువతకి ఆ పథకం అందని ద్రాక్ష లాగా మారింది అంతేకాకుండా ఒకవేళ యూనిట్ నీ మార్చుకోవడానికి ఏమైనా అవకాశం ఉందా అని ప్రయత్నిస్తే ఇది ఏజెన్సీ ప్రాంతం కనుక కేవలం ఎస్టి కి మాత్రమే




యూనిటు నీ మార్చుకునే అవకాశం ఉందని ఎస్సీ, బీసీలకు మార్పులు చేసుకునే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు అంటే కనీసం యూనిట్లు మార్చుకునే అవకాశం కూడా ఎస్సీ బీసీ నిరుద్యోగ యువతకు లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు సహాయం చేయడం అంటే అని ప్రశ్నించారు తక్షణమే ఈ సమస్యను గుర్తించి ప్రభుత్వం అన్ని యూనిట్లను మంజూరి చేయాలని లేదా కనీసం ఎస్సీ, బీసీలకు యూనిట్లను మార్చుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల యువతను ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## వేధింపులు తాళలేక...
# వివాహిత ఆత్మహత్య

**పులివెందుల టౌన్ మే 15సూర్య న్యూస్** భర్త వేధింపులకు తాళలేక ఓ వివాహేత ఆత్మహత్య చేసుకుందని పులివెందుల అర్బన్ సీఐ చాంద్ బాషా తెలిపారు. సీఐ తెలిపిన





వివరాలు మేరకు పులివెందుల పట్టణంలోని గురువారం నగరిగుట్ట కు చెందిన హర్సియా(18) అనే మహిళ ఇంటిలో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు వివరాల మేరకు కరీముల్లా, జైబున్నిసా కుమార్తె హర్షియాను అదే నగరిగుట్ట కు చెందిన ఫక్రుద్దీన్ అనే వ్యక్తితో 2025 సంవత్సరం జనవరి నెలలో వివాహం చేశారు. అప్పటినుంచి హర్షియా ను వరకట్నం కోసం డబ్బులు కోసం భర్త ఫక్రుద్దీన్ వేధిస్తూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున ఇంటిలో ఎవరు లేని సమయంలో ఆమె ఫ్యాన్ కొరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న సీఐ చాంద్ భాష సంఘటన స్థలానికి చేరుకొని హర్సియా ఆత్మహత్య గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. భర్త వరకట్న వేధింపులు డబ్బులు సమస్యలతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం ఆమెను పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తరలించారు. బాధితురాలు తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 150 అడుగుల లోతుల్లోంచి...
# సబ్మెర్సిబుల్ మోటార్ మాయం...!

**ఇంటికి తగిలించిన టు-లెట్ బోర్డు తొలగింపు**

**చర్ల మే 15 సూర్య న్యూస్:** సహజంగా దొంగలు ఇళ్లు, బ్యాంకులు, షాపుల్లో చోరీలకు పాల్పడుతుంటారు. ప్రస్తుతం చర్లలో భూమిలో 150 అడుగుల లోతుల్లోంచి సబ్మెర్సిబుల్






మోటార్ దొంగిలించి ఔరా అనిపించుకున్నారు ఈ దొంగలు. ఇంటి యజమాని జవ్వాది చంద్ర కళాధర్ తెలిసిన వివరాల ప్రకారం... 150 అడుగుల లోతులో ఉన్న సబ్మెర్సిబుల్ మోటర్ ని, అలాగే పైపును గుర్తు తెలియని దొంగలు అపహరించుకు పోయారు... పోతే పోయారుగానీ అందులో రాళ్లు వేసి మరీ వెళ్లారని ఆయన ఆవేదన చెందారు. దీని వెనుక ఆ ఇంటి యజమాని మీద కసినా... లేక ఆ దుండగులు ఏమైనా సైకోలా అనిపిస్తోంది. ఆ ఇంటి యజమాని జవ్వాది చంద్ర కళాధర్ జాబ్ రీత్యా హైదరాబాద్ లో ఉంటున్నాడు. రాహుల్ విజ్ఞాన్ స్కూల్ సమీపంలో రెండు పోర్షన్ ల ఇంటిని ఇటీవలే నిర్మించుకున్నాడు. ఆ ఇంటికి టూ – లెట్ బోర్డు తగిలించుకోగా, ఆ చోరీ చేసే దరిమిలా ఆ బోర్డును సైతం పికివేయడం విస్మయానికి గురి చేస్తున్న అంశమని చర్చ జరుగుతోంది. కసితో కూడిన దొంగ తనమా... లేక సైకోలు చేసిన పరిహాసమా దొంగలు దొరికితే కానీ తేటతెల్లమ వుతుంది.

# వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే కాకర్ల

**సీతారామపురం మే 15 సూర్య న్యూస్** మండలంలోని బోడ సిద్దాయ పల్లె గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త బందుగుల రమణయ్య, పద్మావతి ల కనిష్ట పుత్రిక వెంకట



స్వర్ణలత పరిణయ మహోత్సవంలో గురువారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. వధువు వెంకట స్వర్ణలతను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు స్థానిక నాయకులు బంధుమిత్రులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, మాజీ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, సీతారామపురం మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, టిడిపి మండల కోఆర్డినేటర్ చింతల శ్రీను, సర్పంచ్ మద్దినేని యాదయ్య టిడిపి జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి సింగాల నాగేష్, మండల మాజీ ఉపాధ్యక్షుడు ఎస్. రాజశేఖర్, జనసేన మండల నాయకుడు భోగినేని కాశీ రత్తయ్య (గాంధీ) తదితరులు పాల్గొన్నారు.

# తిరంగా యాత్రకు తరలి రండి

**బిజెపి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు**

**కొవ్వూరు మే 15 సూర్య న్యూస్ :** పహల్గమ్ ఉగ్ర వాదుల దాడికి చెందిన ప్రతిచర్య గా ఆపరేషన్ సింధుర్ ద్వారా ప్రపంచానికి మన సైనిక శక్తిని తెలియజేశం ఇది మన సైనికుల వీరత్వానికి మరియు మన దేశ సౌర్యభౌమాదికారానికి నిదర్శనం అని ఈ సందర్భంగా మన సైనికులకు మరియు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి సమర్థన తెలియజేస్తూ తెలంగాణ యాత్రను నిర్వహించి భారత సైన్యంతో మేము ఉన్నాము అని దేశం మొత్తం ఆపరేషన్ సింధూర్ మన వెంట ఉందని మన త్రివిధ దళాల సైన్యానికి మనోధైర్యాన్ని మరియు కొండంత ఉత్సాహాన్ని కల్పిస్తూ మన జాతీయ జెండాను చేత్తో పట్టుకుని మన స్నేహితులు మరియు అదే విధంగా సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని మన కర్తవ్యాన్ని నిర్వహిద్దాం అంటూ ది 17/05/2025 శనివారం సాయంత్రం 4 గంటలకు రాజమండ్రి పుష్కర ఘాట్ నుండి ప్రారంభమై కోటగుమ్మం సెంటర్ నుండి మెయిన్ బజార్ మీదుగా కోటిపల్లి బస్టాండ్ వరకు సాగుతుంది అని ఈ యాత్ర కార్యక్రమంలో రెపరెపలాడే జాతీయ జెండాలు, దేశభక్తి గీతాలు మరియు జాతీయత నినాదాలతో తిరంగా యాత్ర అందరూ భాగస్వామ్యంతో అంగరంగ వైభవంగా జరుగుతుందని.ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అవ్వాలని తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర తెలిపారు.

# టిడిపి మండల అధ్యక్షుడిగా వేటూరు శ్రీహరి రెడ్డి



**కొడవలూరు మే 15 సూర్య న్యూస్** విడవలూరు టిడిపి మండలాధ్యక్షుడుగా ఏటూరు శ్రీహరి రెడ్డి ను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి నాకు బాధ్యతలు అప్పజెప్పినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు సహకరించాలని ఆయన కోరారు.

## సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షలో...
# ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ

**కణేకల్లు :** సీనియర్ పాత్రికేయులు వై. ప్రదీప్ రెడ్డి కూతురు వై. నిత్యారెడ్డి సీబీఎస్ఈ ( సెంట్రల్ సిలబస్) పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచింది. అనంతలక్ష్మి స్కూల్లో చదివిన ఈ విద్యార్థిని పది పరీక్ష ఫలితాల్లో 445/500 మార్కులతో సత్తా చాటింది. మెరుగైన ఫలితాలు సాధించడంతో పాఠశాల యాజమాన్యంతో పాటు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## రాజమండ్రి సిటీ లో 85 మందికి సీఎం సహాయ నిధి ద్వారా
# రూ.కోటి 47 లక్షల సహాయం అందించిన కూటమి ప్రభుత్వం

**: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం (సిటీ) మే15సూర్య న్యూస్:** ఆరోగ్యకర సమాజం కోసం కూటమి ప్రభుత్వం కృషి క్యాచేస్తోందని, విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం తిలక్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయం లో రూ. 1,25,000 విలువ చేసే సీఎం సహాయ నిధి (ఎల్ఓసి) చెక్కులను లబ్దిదారునకు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో ఇంత వరకు 85 మందికి రూ. కోటి 47 లక్షల మేర సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందచేశామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సంకల్పమన్నారు.



అందుకే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందచేస్తున్నామని చెప్పారు. గత పాలకులు ఇటువంటి వారి విషయంలో నిర్లక్ష్యం వైఖరి చూపిందన్నారు. ఇంకా నగరంలో సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్న వారు 82 మంది ఉన్నారని, అర్హత కలిగిన అందరికి రెండు నెలల్లోనే సి ఎమ్ ఆర్ ఎఫ్ నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిని 15 రోజులకు ఒకసారి సందర్శించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మజ్జి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.